ప్రజాశక్తి

మంగళవారం 29 జులై 2025 8 పేజీలు



గుంటూరు



పల్నాడు

శంకర్‌విలాస్

ఆర్‌వోబి నిర్మాణంపై కోల్డ్‌వార్



జిజిహెచ్ వైపు బ్రిడ్జి ఎదుట తవ్విన గుంత

- అధికారులను ఖాతరు చేయని కాంట్రాక్టు సంస్థ
- సైడ్ డ్రెయిన్లు, సర్వీసు రోడ్లు లేకుండా నిర్మాణం
- నిర్దేశిత పనులు చేయకుండా పాత బ్రిడ్జి పడగొడతామని ప్రకటన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు శంకర్ విలాస్ ఆర్‌వోబి నిర్మాణంపై కాంట్రాక్టు సంస్థకు, అధికారులకు మధ్య అంతర్యుద్ధం జరుగుతున్నట్లు తెలిసింది. తొలుత సర్వీసు రోడ్లు, సైడ్ డ్రెయిన్లు నిర్మించాలని అధికారులు కోరినా కాంట్రాక్టరు ఇందుకు ససేమిరా అంటున్నారు. అంతేగాక మొత్తం బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తరువాత ఈ పనులు చేపడతానని కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ అంశంపై అధికారులకు, కాంట్రాక్టు సంస్థకు మధ్య అంతరాలు ఏర్పడినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పిల్లర్లు వేసేందుకు బ్రిడ్జికి రెండు వైపులా లోలైన గోతులు తవ్వి వదిలేశారు. అంతేగాక ఈనెల 20న బ్రిడ్జి పడగొడుతున్నారని ఆర్‌అండ్‌బి అధికారులతో ప్రకటన ఇప్పించారు. దీనిపై కార్పొరేషన్ అధికారులు అసంతృప్తి వ్యక్తం చేసినట్టు తెలిసింది. దీంతో కార్పొరేషన్ అధికారులు తమకేమీ సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.

విద్యుత్ స్తంభాలు తొలగించడానికి ముందుకు ఈ పనులు చేయాలని కార్పొరేషన్ అధికారులు ప్రతిపాదించారు. సైడ్ డ్రెయిన్లు, ఇతర తాగునీటి, డ్రెయినేజి పైపు లైన్లు ముందుగానే భూగర్భంలో నిర్మించాలని తరువాత సర్వీసు రోడ్లు వేయాలని ప్రతిపాదనలను కాంట్రాక్టరు అంగీకరించలేదు. ఆర్‌అండ్‌బి అధికారులు కూడా ఈ విషయంలో కాంట్రాక్టరును ఏమీ అనలేకపోతున్నారు. ఈ విషయం కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ దృష్టికి వెళ్లింది. ఆయన గతవారం గుంటూరు వచ్చినప్పుడు బ్రిడ్జి నిర్మాణ పనులను తనిఖీ చేసి కాంట్రాక్టరు

▶ 2లో



నిరసన తెలియజేస్తున్న జెసి నాయకులు

బహుళ ప్రయోజనాల ఫ్లైఓవర్ నిర్మించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజాభిప్రాయాన్ని సానుకూలంగా స్వీకరించి, ప్రజల ఆమోదయోగ్యమైన శంకర్ విలాస్ ఫ్లైఓర్ నిర్మించాలని జాయింట్ యాక్షన్ కమిటీ ఫర్ బెటర్ శంకర్ విలాస్ ఫ్లైఓవర్, బ్రాడీపేట, అరండల్‌పేట షాపుల యజమానుల సంఘ నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం శంకర్‌లాస్ సెంటర్‌లో శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు. జెఎసి నాయకులు వల్లూరి సదాశివరావు మాట్లాడుతూ ప్రభుత్వం బహుళ ప్రయోజనాలు కలిగే ఫ్లైఓవర్ నిర్మించకుండా కేవలం 930 మీటర్లకు కుదించి, ఎర్త్‌వాల్ బ్రిడ్జి నిర్మించటం సరికాదన్నారు. ప్రాజెక్ట్ డిజైన్ చేసిన సంస్థ ఇచ్చిన సూచనలు కూడా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవట్లేదన్నారు. బెల్లంకొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రిడ్జి నమూనా ఇచ్చిన సంస్థ నిర్మాణానికి ముందే రైల్వేగేటు ఏర్పాటు చేయాలని, ప్రజారవాణాకు అడ్డంకులు లేకుండా చేయాలని సూచించిందని అన్నారు. దానిని కూడా ఖాతరు చేయకుండా నిర్మాణ పనులు చేపట్టారన్నారు. కమలకాంత్ మాట్లాడుతూ

▶ 2లో



గుంటూరులోని పొగాకు కొనుగోలు కేంద్రం వద్ద రైతులతో నాయకులు

పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు

పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలని, స్థానికంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంరాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.కృష్ణయ్య, ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం గుంటూరు, పెదకాకానిలోని పొగాకు కొనుగోలు కేంద్రాలను కౌలురైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, సహాయ కార్యదర్శి కె.వెంకటశివరావు, నాయకులు ఎన్.రాజేంద్రతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో పొగాకు కొనుగోలు మందకొడిగా సాగుతోందని, కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు. తెచ్చిన సరుకును వెనక్కి

▶ 2లో

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా 5న ధర్నాలు : సిపిఎం

ప్రజాశక్తి-ముప్పాళ్ల : స్మార్ట్ మీటర్లను ప్రజలందరూ వ్యతిరేకించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ అన్నారు. ఈ మేరకు మండలంలోని మాదల గ్రామంలో సోమవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ పేదలపై భారాలు మోపేందుకు స్మార్ట్ మీటర్లను తెచ్చి ప్రభుత్వాలు అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు విద్యుత్ రంగాన్ని కట్టబెట్టపూను కున్నారని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన టిడిపి ఇప్పుడు మీటర్లను ఏర్పాటు చేస్తోందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో 5వ తేదీన మండల కేంద్రాల్లో జరిగే ధర్నాల్లో ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.బాలకృష్ణ, జి.జాలయ్య, సిహెచ్.నాగమల్లేశ్వరరావు, పి.సైదాఖాన్, ఎం.వెంకటరెడ్డి, కె.సాంబశివరావు, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



జులైలో 18 ఏళ్ల తర్వాత సాగర్ గేట్లు ఎత్తివేత

నేడు నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను మంగళవారం ఎత్తి దిగువకు నీటిని విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు అధికారులు సోమవారం తెలిపారు. జులైలో గేట్ల ఎత్తివేత 2007 తర్వాత ఇప్పుడే కావడం గమనార్హం. సాగర్ జలాశయం పూర్తిస్థాయిలో నిండడంతో ప్రాజెక్టు అధికారులు తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సాగర్ గేట్లను మంగళవారం ఉదయం 10 గంటలకు తెరిచి దిగువ కృష్ణకు నీటిని విడుదల చేయనున్నట్లు తెలంగాణ సాగర్ ప్రాజెక్ట్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఇంజినీర్ మల్లికార్జున్‌రావు ఒక

▶ 2లో

వివాదంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం

2 లో



అరెస్టయిన వారి వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్.. చిత్రంలో స్వాధీనం చేసుకున్న గంజాయి

గంజాయి ముఠా గుట్టురట్టు

- 13 మంది అరెస్టు - నిందితుల్లో నలుగురు మైనర్లు
- 21 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి తెనాలి

యువతను పెడదారి పట్టిస్తున్న గంజాయి ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. 13 మందిని అరెస్టు చేయగా వారిలో నలుగురు మైనర్లున్నారు. వారి నుంచి 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ వెల్లడించారు. రూరల్ సీఐ ఉమేష్ సిబ్బందితో కలిసి అంగలకుదురు గ్రామ శివారు ఐస్ ఫ్యాక్టరీ ప్రాంతంలోని నిమ్మతోటల్లో గంజాయి విక్రయిస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ చెప్పారు. జల్సాలకు అలవాటు పడి తక్కువ ధరకు గంజాయిని ఒరిస్సా నుంచి కొనుగోలు చేసి ఇక్కడ అధిక మొత్తానికి విక్రయించి లాభిస్తున్నారని చెప్పారు. సంగం జాగర్లమూడికి చెందిన అబ్దుల్ రషీద్, పట్టణంలోని చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన షేక్ నాగూర్, ముత్తింశెట్టి వారిపాలేనికి చెందిన రాహుత్ సాల్మన్ అలియాస్ కాటరాజు, ఆర్‌ఆర్ నగర్‌కు చెందిన ఒక మైనర్, ప్రత్తిపాడుకు చెందిన షేక్ గౌస్, ఒరిస్సాకు చెందిన ప్రస్తుతం దాసరిపాలెంలో ఉంటున్న బసంతి నాయక్ అలియాస్ సమీర నాయక్, విజయవాడ గొల్లపూడికి చెందిన గొర్ల వెంకటేష్, నందివెలుగు గ్రామానికి చెందిన షేక్ నసీరుద్దీన్, పట్టణంలోని గంగానమ్మపేటకు చెందిన నూనె

▶ 2లో

ఎన్‌టిఆర్ స్టేడియం ఎన్నికలకు ఓటర్ల జాబితా విడుదల

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక ఎన్‌టిఆర్ మున్సిపల్ క్రీడాప్రాంగణం, స్విమ్మింగ్‌పూల్ సొసైటీ పాలకవర్గానికి ఆగస్టు 18న ఎన్నికలకు సంబంధించి సోమవారం ఓటర్ల జాబితా విడుదల చేసినట్లు జిఎంసి డిప్యూటీ కమిషనర్, పాలకవర్గ ఎన్నికల అధికారి డి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. 2126 మంది శాశ్వత సభ్యత్వం కలిగిన ఓటర్లు ఉన్నారని, వారంతా ఓట్ల జాబితాను తనిఖీ చేసుకోవటానికి వీలుగా ఎన్‌టిఆర్ స్టేడియంలో, రవీంద్ర నగర్‌లోని స్విమ్మింగ్ పూల్ వద్ద, జిఎంసి ప్రధాన కార్యాలయంలోనూ ఓటర్ల జాబితాలు ప్రదర్శించినట్లు చెప్పారు. కావున సభ్యులు అందరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

సమస్యలు గుర్తించి పరిష్కరించాలి

ప్రజాశక్తి- తాడేపల్లి : రాష్ట్ర మెడికల్ సర్వీసస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జి ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం జనసేన పార్టీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు అంబటి తిరుపతిరావు ఆధ్వర్యంలో బ్రహ్మానందపురం, సిమెంట్ ఫ్యాక్టరీ ఏరియాలో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ ప్రధానంగా ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారం దిశగా కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.జనసేన పార్టీ సిద్ధాంతాలను, పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు భవన్నారాయణ, శేషగిరి, జనసేన పార్టీ వార్డు అధ్యక్షులుకే.శంకర్,రమేష్,దినేష్ ,జాలగ కళ్యాణ్, వెంకట్, నాని, మల్లేశ్వరరావు, ఎన్ శ్రీనివాస్, నానాజీ, శెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌కాల్ విధానంలో డ్రైవర్లకు అవకాశం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : తెనాలి ఆర్టీసీ డిపోలో అత్యవసర విధానంలో పనిచేయటానికి డ్రైవర్ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజరు రాజశేఖర్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఏడాదిన్నర పాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ అర్హత కలిగిన అభ్యర్థులు తెనాలి ఆర్టిసి డిపో కార్యాలయాన్ని సంప్రదించవచ్చన్నారు. ఎంపికైన అభ్యర్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి శిక్షణనిస్తామని, అనంతరం విధుల్లోకి పంపిస్తామన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలి

ప్రజాశక్తి- తాడేపల్లి : సర్పంచులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత పంచాయతీ పరిషత్ (ఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కోరారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. కేంద్రం నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులువిడుదలై ఏడు నెలలైనా రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు వాటిని గ్రామపంచాయతీ ఖాతాల్లోకి బదిలీ చేయలేదని తెలిపారు. సర్పంచుల గౌరవ వేతనమును రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు జులై 2025 వరకు నిధులను కూడా మంజూరు చేసి ఉన్నామని తెలిపారు.

అన్న క్యాంటీన్ ను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి - తెనాలి : స్థానిక ఆర్టీసీ బస్ స్టాండ్ సమీపంలో ఉన్న అన్నా క్యాంటీన్ ను మున్సిపల్ కమిషనర్ వి.లక్ష్మీపతిరావు సోమవారం పరిశీలించారు. భోజనాన్ని తనిఖీ చేసి, అక్కడి సందర్శకులతో భోజనం ఎలా ఉందనే విషయాన్ని తెలుసుకున్నారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట ప్రిన్సిపల్ సిబ్బంది ఉన్నారు.

23వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు: కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నగరంలో అభివద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని నగర మేయర్ కోవేలమూడి రవీంద్ర అన్నారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 23వ డివిజన్లో రూ.50 లక్షలతో నగరం పాలెంలోని దర్గా వెనుక బి.టి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్లా మాధవితో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, జిఎంసి అధికారులు పాల్గొన్నారు.

వివాదంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

వైసిపి ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం వివాదంలో చిక్కుకున్నారు. తమ గ్రానైట్ ఫ్యాక్టరీని చేజిక్కుంచుకుని అద్దె, విద్యుత్ బిల్లులు చెల్లించకుండా తమను ఇబ్బంది పెడుతున్నారని సంతమాగూలూరుకు చెందిన వేముల మల్లికార్జునరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాపట్ల జిల్లా ఎస్‌పికి గ్రీవెన్సులో సోమవారం ఫిర్యాదు అందచేశారు. గత ప్రభుత్వ హయాంలో ఫిర్యాదు చేయగా అధికారులు పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వంలో తమకు న్యాయం జరుగుతుందని భావించి ఫిర్యాదు చేశామని ఆయన మీడియాకు తెలిపారు. తమ గ్రానైట్ ఫ్యాక్టరీ తమకు అప్పగించకుంటే ఆత్మహత్యే శరణ్యమని వాపోయారు. 2022లో లీజుకు ఇవ్వగా రూ. కోటి అద్దె, రూ.16 లక్షలు విద్యుత్ బకాయిలు చెల్లించకుండా ఎమ్మెల్సీ బెదిరిస్తున్నారని వాపోయారు. అయితే ఇవి తప్పుడు ఆరోపణలని చంద్రగిరి ఖండించారు. మీడియాతో మాట్లాడిన ఆయన.. 2022 ఏప్రిల్‌లో వేముల మల్లికార్జున, తమ్మిశెట్టి ఆశాజ్యోతితో విక్రయ ఒప్పందం చేసుకున్నారని, వారిద్దరి మధ్య రిజిస్ట్రేషన్ కాలేదని, దానిని తమకు విక్రయిస్తామని మల్లికార్జున ముందుకు వచ్చారని, రెండు ఫ్యాక్టరీలు కలిపి రూ.2.40 కోట్లకు కొనుగోలుకు తాము అంగీకరించి రూ.70 లక్షలు అడ్వాన్సు ఇచ్చామని వివరించారు. అగ్రిమెంటు లోపు రేటు ఎక్కువ వస్తే అమ్ముకోవాలని వారికి చెప్పామని, అమ్ముకున్న తర్వాత రూ.రెండు వడ్డీతో డబ్బులు కట్టాలని రాసుకున్నామని చెప్పారు. ఆ ఫ్యాక్టరీలను వేర్వేరు వ్యక్తుల వద్ద మల్లికార్జున తాకట్టు పెట్టి డబ్బులు తీసుకోవడం వల్ల వివాదం వచ్చిందని అన్నారు. ఇప్పుడు వడ్డీతో కలిపి తమకే రూ.3 కోట్లు చెల్లించాల్సి ఉందని, ఈ సొమ్ము అడిగితే ఎదురు దాడి చేస్తున్నారని అన్నారు. దీనిపై తాము ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయగా పట్టాభిపురంలో గత ఫిబ్రవరిలోనే కేసు నమోదైనట్లు చెప్పారు.

బహుళ ప్రయోజనాల ఫ్లైఓవర్ నిర్మించాలి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం ఇచ్చిన ఆర్డర్‌లో బ్రిడ్జి నిర్మాణానికి ముందే 120 అడుగుల రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని, విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, సర్వీసులైన్లు, టెలిఫోన్ స్తంభాలు తొలగించటం, భూసేకరణ చట్ట ప్రకారం సేకరించాల్సిన భాగాన్ని సేకరించాలని, అర్హులైన వారికి నష్టపరిహారం చెల్లించటం, భూసేకరణ మేరకు భవనాలు తొలగించటం వంటి పనులు పూర్తి చేసిన తర్వాతే బ్రిడ్జి పనులు చేపట్టాలని చాలా స్పష్టంగా చెప్పినా ఇక్కడి యంత్రాంగం ఖాతరు చేయట్లేదని తెలిపారు. ఇదే అంశంపై హైకోర్టును ఆశ్రయించగా విచారణ పూర్తయ్యే వరకూ ఎక్కడి పనులు అక్కడే ఆపివేయాలని ఉత్తర్వులు జారీ చేసిందని, ఆ ఉత్తర్వులను కూడా ఖాతరు చేయకుండా పది రోజుల నుండి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. చట్టాలను, న్యాయస్థానాలను జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు గౌరవించట్లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. కార్యక్రమంలో జి.వెంకట్రావు, ఏడుకొండలు, కార్తీక్, అవధానుల హరి, యుగంధర్, షాపుల యజమానులు పాల్గొన్నారు.

ఆర్‌వోబి నిర్మాణంపై కోల్డ్‌వార్

(మొదటి పేజీ తరువాయి)

తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. 40 శాతం పనులు పూర్తయిన తరువాత పాత బ్రిడ్జిని పడగొట్టాల్సి ఉండగా ముందుగానే ఈనెల 20న బ్రిడ్జి పడగొడ్తున్నట్టు ఎలా ప్రకటించారని ఆయన ఆర్‌అండ్‌బి అధికారులను ప్రశ్నించినట్లు తెలిసింది. అటు ఎసి కళాశాల నుంచి, ఇటు అరండల్‌పేట 9వ లైను నుంచి పిల్లర్ల వర్కులు పూర్తయిన తరువాత బ్రిడ్జి పడగొట్టాలని ఇందుకు కనీసం ఆరు నెలల సమయం పడుతుందని గతంలో జరిగిన సమీక్షల్లో అధికారులు నిర్ణయించారు. అంతేగాకుండా బ్రిడ్జి నిర్మాణం జరిగే ప్రదేశాల్లో పనులు జరుగుతున్నా బ్రిడ్జిపై చిన్న వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా సర్వీసు రోడ్డు నిర్మించాలని నిర్ణయం జరిగినా ఇప్పుడు అందుకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని కార్పొరేషన్ అధికారులు చెబుతున్నారు. మరోవైపు సాధారణ ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఆర్‌యూబి నిర్మాణం చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. బ్రిడ్జి నిర్మాణానికి ముందే 120 అడుగుల రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని, విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్థంబాలు, సర్వీసులైన్లు, టెలిఫోన్ స్తంభాలు తొలగించాల్సి ఉన్నా ఆర్‌అండ్‌బి, కార్పొరేషన్ అధికారులు పట్టించుకోవడం లేదు. అవసరమైన స్థలాలను భూ సేకరణ ద్వారా తీసుకుని సంబంధిత బాధితులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉండగా ఇంత వరకు ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో జరగలేదు.

పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

పంపకుండా మొత్తం కొనాలన్నారు. పొగాకు మద్దతు ధర రూ.12 వేలు 10 శాతం మందికే దక్కుతోందని, ఎక్కువ మందికి రూ.9 వేలు, రూ.6 వేలే వస్తోందని తెలిపారు. పెదనందిపాడు, ప్రత్తిపాడు రైతులు గుంటూరు, పెదకాకాని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావడానికి రవాణా చార్జీలు అదనంగా అవుతున్నాయని అందుకే పెదనందిపాడు, ప్రత్తిపాడు మండలాల్లో పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో నాయకులు మాట్లాడారు. ప్రభుత్వం నెమ్మదిగా కొనుగోలు చేయటం వల్ల ప్రైవేటు వ్యాపారులకు క్వింటాళ్ రూ.2వేలు, రూ.3వేలకు అమ్ముకుంటున్నారన్నారు. రైతుల వద్ద ఉన్న పొగాకు చివరి కేజీ వరకు ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

నేడు నీటి విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ప్రకటనలో తెలిపారు.

సాగర్ జలాశయం పూర్తి స్థాయినీటి నిల్వ 312 టిఎంసిలు కాగా సోమవారం రాత్రికి 297 టిఎంసిలకు చేరింది. గరిష్ట నీటి మట్టం 590 అడుగులు కాగా ప్రస్తుతం 585 అడుగుల వద్ద ఉంది. ఎగువ నుంచి 1,47,195 క్యూసెక్కుల నీరు వస్తుండగా 43 వేల క్యూసెక్కులు కాల్వలకు విడుదల చేస్తున్నారు. పులిచింతలకు 35,937 క్యూసెక్కులు వస్తుండగా 10 వేల క్యూసెక్కులు ప్రకాశం బ్యారేజికి విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజికి 12,075 క్యూసెక్కులు ఎగువ నుంచి వస్తుండగా వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువకు విడుదల చేస్తున్నారు.

ఇదిలా ఉండగా ఎగువ కృష్ణా ప్రాంతంలోని జలాశయాలు పూర్తిస్థాయిలో నిండడంతో శ్రీశైలానికి భారీగా నీరు వస్తోంది. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుతం 882.10 అడుగుల వద్ద ఉంది. ప్రాజెక్టు గరిష్ట నీటి నిల్వ 215.80 టీఎంసీలకు గాను ప్రస్తుతం 199.27 టీఎంసీలున్నాయి. కుడి, ఎడమ జలవిద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేసి 66,232 క్యూసెక్కుల నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శనివారం రాత్రి భారీగా వరద ఉండటంతో అధికారులు రెండు గేట్లు ఎత్తివేశారు. ఆదివారం ఉదయానికి ప్రవాహం తగ్గడంతో ఒక గేటును మూసి ప్రస్తుతం ఒక గేటు ద్వారా 26,744 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టుకూ నీరు చేరుతో నిండుకుండను తలపిస్తోంది. కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తూ ప్రధాన జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నారు.

గంజాయి ముఠా గుట్టురట్టు

(మొదటి పేజీ తరువాయి)

విజ్జ మణికుమార్ సాయి అలియాస్ గని, ఐతానగర్‌కు చెందిన గుంజి నాగమల్లేశ్వరరావు, ఒక మైనర్, పట్టణంలోని ప్యాడిసన్ పేటకు చెందిన ఒక మైనర్, గంగానమ్మపేటకు చెందిన మరొక మైనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో ఉన్నారు. మహమ్మద్ అబ్దుల్ రషీద్, షేక్ నాగూర్, రాహుత్ సాల్మన్ అలియాస్ కాటరాజు, బాలసాని ప్రభాస్ అలియాస్ పండు గతంలో పలు నేరాలలో నిందితులని, వీరిపై రౌడీషీట్లు, సస్పెక్ట్ సీట్లు ఉన్నట్లు చెప్పారు. అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, ముఖ్యంగా గంజాయిని వ్యాపారంగా మార్చి, వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడానికీ వెనుకాడేది లేదని హెచ్చరించారు. గత ఏడు నెలల్లో పోలీసులు 10 గంజాయి కేసుల్లో 53 మందిని అరెస్టు చేసి, వారి నుంచి రూ.5.25 లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. నిందితులను చాకచక్యంగా అరెస్టు చేసిన పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సమావేశంలో డీఎస్పీ బి.జనార్ధన్‌రావు, సిఐ ఆర్.ఉమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం

ప్రజాశక్తి-గుంటూరు

నగర ప్రజలందరూ ప్రజారోగ్యానికి భంగం కలిగించే ప్లాస్టిక్ సంచుల విక్రయం, వినియోగాన్ని ఆగస్టు 1వ తేదీ నుండి సంపూర్ణంగా నిషేదిస్తున్నామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు. నేడు సాయంత్రం 4 గంటలకు హొటల్స్, రెస్టారెంట్లు, కర్రీ పాయింట్స్ నిర్వహకులతో, 5 గంటలకు ప్లాస్టిక్ సంచుల ఉత్పత్తిదారులు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలుపై సమావేశం ఏర్పాటు చేశామని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం అమలు కోసం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్స్ ని ఏర్పాటు చేస్తున్నామని, తనిఖీలు చేసి భారీ మొత్తంలో అపరాధ రుసుం విధిస్తారన్నారు. ప్రజలు కూడా ప్లాస్టిక్ సంచుల బదులు గుడ్డ లేదా జ్యూట్ సంచులను వినియోగించాలని కోరారు.

జిటిఎస్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి..

గుంటూరు నగరపాలకసంస్థ కంపోస్ట్ యార్డ్‌లో గార్బేజ్ ట్రాన్సుర్ స్టేషన్ (జిటిఎస్) నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఏటుకూరు రోడ్‌లోని కంపోస్ట్ యార్డ్‌ని పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఆగస్ట్ 1 నుండి ప్రతి ఇల్లు, కమర్షియల్ సంస్థల నుండి ప్రజారోగ్య కార్మికులు తడి పొడిగానే వ్యర్థాల సేకరణ జరుగుతుందన్నారు. జిటిఎస్‌కు వచ్చి, వాటిలో రీ సైక్లింగ్‌కి వీలుగా ఉన్నవి వేరు చేసి, తడి వ్యర్థాలను జిందాల్ ప్రాజెక్ట్ కి పంపడం జరుగుతుందన్నారు. కనుక జిటిఎస్ నిర్మాణ పనులు వేగంగా జరిగేలా చూడాలన్నారు.

పేదలను ఆదుకోండి :ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : పేదలను ఆదుకునేందుకు ధనికులంతా ముందుకు రావాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. పి-4 విధానం అమలులో భాగంగా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు మార్గదర్శకుల ఎంపికలో భాగంగా సోమవారం స్థానిక ఎల్.వి.ఆర్.క్లబులో చార్టెడ్ అకౌంటెంట్స్‌తో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. పేదరిక నిర్మూలనకు చార్టెడ్ అకౌంటెంట్స్ సహకరించాలన్నారు. పేదలకు విద్యా వైద్య సదుపాయాలు, సామాజిక ఆర్థిక తోడ్పాటును అందించాలన్నారు. నగర అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, యాగంటి దుర్గారావు, శివ, దామచర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించండి

ప్రజాశక్తి-ఈపూరు: పారిశుధ్య కార్మికులు వేతనాలు రాక కుటుం బాల జీవనం భారంగా మారిందనీ, పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల రామారావు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలపై ఎంపీడీవో వి.శ్రీనివాసరావుకు సోమవారం విన్నవించారు.

గౌరవ మోటారు యాక్సిడెంట్ క్లెయిమ్ ట్రిబ్యునల్ కమ్ ప్రధాన జిల్లా మరియు సెషన్స్ జడ్జి, ఖమ్మం
MVOP. No. 59/2025

Between:
నల్లమల్ల కౌశిక్ మరియు ఇతరులు .... వాదులు
మరియు
కృష్ణారెడ్డి మరియు ఇతరులు ... ప్రతివాదులు
To,
R.3. కుంతి రమేష్, తండ్రి: మసీల మణి కుమార్, వృత్తి: ట్రాన్స్పోర్ట్ వ్యాపారము, నివాసము: ఇంటి నంబర్: 9-756' వాటర్ ట్యాంక్ రోడ్, నారాయణ పురం గ్రామం, దాచేపల్లి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పిన్- 522414

పైన సూచించిన దావా నందు మీరు ప్రతివాది నంబరు 3 గా ఉన్నారు. ఇట్టి కేసులో మీకు పలుమార్లు గౌరవ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపినప్పటికిని మీరు ఉద్దేశ్య పూర్వకంగా తిరస్కరించినందున గౌరవ కోర్ట్ వారి అనుమతితో ఈ ప్రకటన ఇవ్వడమైనది. ఇట్టి కేసు మీ హాజరు నిమిత్తం ది. 18-08-2025 న పైన తెలిపిన కోర్ట్ నందు కలదు. కావున మీరు ది. 18-08-2025 న ఉదయం 10.30 నిమిషములకు మీరు స్వయంగా కానీ లేదా మీ న్యాయవాది ద్వారా కానీ గౌరవ కోర్ట్ ముందు హాజరై మీ అభ్యంతరములు తెలియజేయగలరు లేనియెడల కేసు మీ పరోక్షంలో నిర్ణయించబడును.

(కోర్ట్ వారి అనుమతితో)

ఇట్లు,
ఏడునూతల శ్రీనివాసరావు,
ఎడునూతల అనురాధ,
న్యాయవాదులు, ఖమ్మం పట్టణం,
సెల్ నంబర్ 9849039167

NOTICE
BEFORE THE HON□BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.29/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MRS.P.PUSHPALATHA AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.3 MR.NELATURI RAMESH BABU, S/O.N.CHINNAIAH (LATE), W/AS.SR.ASST., O/O. AAO/ERO/APCPDCL, SATTENAPALLI. R/O. D.NO.26-27-104, □0□ LINE, A T AGRAHARAM, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent No.3 of you and 4 others for recovery of Rs.5,80,386/- (Rupees FIVE LAKHS EIGHTY THOUSAND THREE HUNDRED AND EIGHTY SIX ONLY) and the same is posted to 02-08-2025 for the appearance of you i.e., Opponent No.3 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o. District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISION) TENALI
I.P. NO: 46/2025

Between:
Guntupalli Venkateswartu ... Petitioner
Vs
1. Kancharla Manjula
2. Sarla Sambaiah
3. Ponduri Venkata Rao
4. Dogiparthi Mallikharjuna Rao
5. Buddanki Rajasekhar
6. Vemulapalli Arjuna Rao
7. Saija Ranga Rao
8. Gali Koteswara Rao
9. Kantamaneni Peddabbai @ Gandhi
10. Sonti Chinni @ Venkateswara Rao

..... Respondents

పై నెంబరు ఇ.పి.లో పిటిషనర్ తనను ఇన్సాల్వేంట్ గా డిక్లేర్ చేయమని కోర్టులో పిటిషన్ను దాఖలు చేయగా, సదరు పిటీషన్పై ఎవరికైన అభ్యంతరములు వుంటే తెలుపుకొని శ్రీ కోర్టు వారు జనరల్ నోటీసుకు ఆర్డర్ వేస్తూ మీ హజరు నిమిత్తము ది.05-08-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥ 10-30 ని॥ లకు మీరు స్వయముగా గానీ, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనియెడల సదరు పిటిషన్ను మీ పరోక్షమున విచారించి, తీర్మానించబడునని యావన్మందికి తెలియజేయడ మైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులుతో)
వాయిదా తేది: 05-08-2025.

యం.మాణిక్యరావు,
పిటిషనర్ తరపు న్యాయవాది, తెనాలి.

ఒరిజినల్ దస్తావేజు పోయినవి

గుంటూరుజిల్లా, తుళ్ళూరు మండలం, మందడం శివారు తాళ్ళాయపాలెం గ్రామ డి.నెం: 40రులో చ.గ 90 లు ఖాళీ నివేసన స్థలము నాతండ్రి గారైన మేడిద లూథర్ జాన్ గారు నాపేరున దఖలు దస్తావేజు వ్రాయించి శ్రీ మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం దస్తావేజు నెం 6446/1987 రుగా దఖలు దస్తావేజు నాపేరున రిజిష్టరు జరిగియున్నది.అందు డోర్ నెం: 8-37 రుకు సరియగు ఆర్.సి.సి డాబా ఇల్లును నేను నిర్మించుకొని యున్నాను.అయితే ది 12-07-2025 వ తేదీన సదరు పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజును తీసుకొని తాళ్ళాయపాలెం గ్రామములోని మాఇంటివద్ద నుండి మందడం గ్రామ పంచాయితీ ఆఫీసునకు ఆటోలో వెళు ్ళచుండగా మార్గ మధ్యములో సదరు దస్తావేజు ఒరిజినల్ ఎక్కడో పడిపోయి నది. ద.నెం: 6446/1987 రు ఒరిజినల్ ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియ పరచగలరు .

ఫోన్ నెంబర్..9010368365

ఇట్లు
మేడిద మోహనరావు
S/o (లేటు) లూథర్ జాన్,
తాళ్లాయపాలెం గ్రామం,
తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా

NOTICE
BEFORE THE HON□BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.35/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.B.RAMACHANDRA RAO AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.2
MR.BATCHANABOINA ANJANEYULU, S/O.TIRUPATAIAH, R/O.D.NO.3-6, NEAR POLERAMMA TEMPLE, NALLAPADU. GUNTUR DIST.

Please take notice that the above dispute is filed against Opponent No.2 of you and 5 others for recovery of Rs.16,19,940/- (Rupees SIXTEEN LAKHS NINETEEN THOUSAND NINE HUNDRED AND FORTY ONLY) and the same is posted to 02-08-2025 for the appearance of you i.e., Opponent No.2 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o. District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE
BEFORE THE HON□BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.73/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.K.RAJA AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.4. MR.GADDALA SRINIVASULU, S/O.G.PEDDA RANGAIAH, W/AS.COURIER, O/O.SR.D.C.M., S C RLY, GUNTUR. R/O.F.NO.405, SKY LAB APARTMENTS, 12TH LANE, SYAMALA NAGAR, GUNTUR.
OPPONENT NO.5. MRS.KUNDA BABY KEANS, W/O.K.YOHANU, OCC:BUSINESS, R/O.D.NO.17-11-25, CHRISTIAN PALEM, NARASARAOPET. PALNADU DIST.

Please take notice that the above dispute is filed against Opponent Nos.4 and 5 of you and 3 others for recovery of Rs.3,42,130/- (Rupees THREE LAKHS FORTY TWO THOUSAND ONE HUNDRED AND THIRTY ONLY) and the same is posted to 02-08-2025 for the appearance of you i.e., Opponent Nos.4 and 5 before the Deputy Registrar of Chits, Narasarao pet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

టిజెపిఎస్ కాలేజీలో ప్రకృతి పరిరక్షణ దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజిలో సోమవారం ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ఆచార్య నాగార్జునా యూని వర్సిటీ అంతర కళాశాలల వ్యాసరచన, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల విజేతలకు ఎన్ఎస్ఎస్ రాష్ట్ర అధికారి ప్రొఫెసర్ మద్దినేని సుధాకర్, ఏఎన్యు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వి.దివ్యతేజోమూర్తి పాల్గొని బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మద్దినేని సుధాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బివిహెచ్. కామేశ్వరశాస్త్రి, పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఎస్.అనితాదేవి, గుంటూరు ఎన్ఎస్ఎస్ నోడల్ అధికారి డాక్టర్ జె.వి.సుధీర్కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఏ.భాను మురళీదర్, ఇంటర్ క్యాంపస్ ఇంచార్జ్ జి.సురేష్కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న మద్దినేని సుధాకర్

NOTICE
BEFORE THE HON□BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.34/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.P.RAMBABU AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.4 MR.MANDE KOTESWARA RAO, S/O.ASEERVADAM, W/AS.VET.ASST., O/O.VETY.DISPENSARY, NADENDLA (P&M), PALNADU DIST. R/O.EAST MALAPALLI, NEW RCM COMPLEX, CHILAKALURIPET.
OPPONENT NO.5. MR.DODDOJU VENKATA BHANU PRASAD, S/O.GURUVACHARI, W/AS.JR.ASST., O/O. A.D.A./SOIL TESTING LABORATORY, NSP COMPOUND, NAGARAMPALEM, GUNTUR. R/O.FLAT NO.3B, 3RD FLOOR, SONA PRIDE, VIJAYAPURI COLONY, 5TH LANE, JKC COLLEGE ROAD, GUNTUR.

Please take notice that the above dispute is filed against Opponent Nos.4 and 5 of you and 4 others for recovery of Rs.6,23,080/- (Rupees SIX LAKHS TWENTY THREE THOUSAND AND EIGHTY ONLY) and the same is posted to 02-08-2025 for the appearance of you i.e., Opponent Nos.4 and 5 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAO PET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE
BEFORE THE HON□BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.75/2024

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ... DISPUTANT
AND
MR.B.LAKSHMA NAIK AND OTHERS ... OPPONENTS

TO
OPPONENT NO.4 MR.BANAVATHU BHIMUDU NAIK, S/O.RATHU NAIK, W/AS.SEC.GR.TEACHER, MPUP SCHOOL, (ASM), RENTACHINTALA. PALNADU DIST. R/O.D.NO.7-1, OPP: VIJAYA TALKIES, RENTACHINTALA. PALNADU DIST.

Please take notice that the above dispute is filed against Opponent No.4 of you and 4 others for recovery of Rs.1,76,542/- (Rupees ONE LAKH SEVENTY SIX THOUSAND FIVE HUNDRED AND FORTY TWO ONLY) and the same is posted to 02-08-2025 for the appearance of you i.e., Opponent No.4 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

నడక దారి విషయమై ఘర్షణ

ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - మంగళగిరిరూరల్

మంగళగిరి మండలం కురగల్లు గ్రామంలో సోమవారం ఒకే సామాజిక వర్గానికి చెందిన ఇరు వర్గాలకు మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఘర్షణలో వ్యక్తి తలకు బలమైన గాయ మైంది. చికిత్స నిమిత్తం ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. బాధితులు తెలిపిన సమాచారం మేరకు... బొర్లా శ్రీనివాస రావు, తోట రామారావుకు మధ్య కొంత కాలంగా ఇంటి నడక దారి విషయంలో వివాదం కొనసాగుతోంది. గ్రామంలో ఇరు వురు పక్క, పక్కన నివాసం ఉంటున్నారు. సోమవారం ఇరువురికి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఘర్షణ తీవ్రరూపం దాల్చడంతో తోట రామారావు అతని భార్య, తోట వెంకటేశ్వరరావు కుటుం బ సభ్యులతో కలిసి బొర్లా శ్రీనివాసరావుపై దాడికి దిగారు. ఇంతలో శ్రీనివాసరావు కుమారులు బొర్లా శరత్ కలగ జేసుకొని అడ్డు వెళ్లగా అతనిపైనా దాడికి పాల్పడ్డారు. ఘర్షణలో బొర్లా శ్రీనివాసరావు తలకు బలమైన గాయమైంది. ఈ విషయమై మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధితులు తెలిపారు.


గాయపడిన బొర్లా శ్రీనివాసరావు

పొన్నూరు పురపాలక సంఘం, పొన్నూరు.

ఆర్.ఓ.సి.నెం.1755/2015/జి1 **తేది.28.07.2025.**

ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు నెం.650 యం.ఏ అండ్ యుడి, తేది.27.10.1993 మాస్టర్ ప్లాన్ ప్రకారం, పొన్నూరు పురపాలక సంఘ పరిధిలో జి.బి.సి. రోడ్డును అభివృద్ధి చేయుటలో భాగంగా రూరల్ పోలిస్ స్టేషన్ నుండి కొప్పాక వెంకయ్య కూరగాయల మార్కెట్ వరకు 60 అడుగుల రోడ్డు విస్తరణ జరిగినది. సదరు రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోయిన యజమానుదారులకు టిడిఆర్ (ట్రాన్స్ఫర్బల్ డెవలప్మెంట్ రైట్స్) బాండ్లు జారీచేయు విషయమై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంట్ జి.ఓ.ఎం.ఎస్.నెం.4, తేది. 09.01.2025 ప్రకారం టిడిఆర్ ప్రతిపాదనలను స్క్రూటినీ కమిటీలో ఉంచడానికి ముందు, పేపర్ నోటిఫికేషన్ ద్వారా ఏమైనా క్లెయిమ్ లు మరియు అభ్యంతరాలు ఉంటే 7 రోజుల్లోగా తెలియజేయమని ఆదేశాలు జారీచేసియున్నారు. ఇందుకు సంబంధించి స్థల యజమానుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి.

S.N	Structure Number	Name of The Building or Site Owner	Registered Deed Number	Extent of Land Affected Sq. Mts	Door Number	Survey Number
1	R-11	Kota Thirupathamma	1688/1997	19.93	24-1-55/A	380/5
2	R-19A	Kommuri NageswaraRao	815/1981	5.26	24-1-46	380/5
3	R-22	Gadamsetty Seshu Kumari	14 of BK3/2016	10.72	24-1-39	380/5
4	R-71	Mohammad Khasim	54/2003	7.39	22-8-1	380/5
5	L-16	Vakkalagadda Sankara Manikyarao	1 of BK3/ 1976	4.77	2-1-14/2	385-6A1C
6	L-22A	Kollipara Naga Venkata Sujatha	875 of BK3/1976	4.33	2-1-21	385-6A1C
7	L-22	Kollipara Naga Venkata Sujatha	42 of BK3/1976	4.08	2-1-21	385-6A1C
8	L-50	Pokuri Suseela	133/1984	5.10	2-1-47	385-6A1E
9	L-52	Kolla Sobharani	Un Registered	13.33	2-1-50	385/6A1E
10	L-63	Alapati Srinivasarao	659/1972	89.44	2-1-60/A	385-6A1F
11	R-8	Gomatam Panakala Lakshmi Narasimha Swamy	14/BK3 /1951, 1/1964	25.91	24-1-57/1	380/5
12	R-8A	Gomatam Panakala Lakshmi Narasimha swamy	867/1981	20.53	24-1-57/1	380/5
13	R-6C	Tummala Rama Krishna Vara Prasad	2802/2017	4.43	24-1-59/C	380/5
14	R-6D	Tummala Lakshmana Pavan Kumar Gupta	2802/2017	4.43	24-1-59/D	380/5
15	L-19	Kotamasu Krishna Sumanth	Un Registered	4.64	2-1-18	385-6A1C
16	L-17	Karumuri Jagan Mohan Rao	1916/2001 & 1917/2001	10.22	2-1-16	385-6A1C

కావున పై తెలిపిన వారికి టిడిఆర్ బాండ్లు మంజూరు చేయువిషయములో ఏమైనా క్లెయిమ్ లు, అభ్యంతరాలు ఉన్నఎడల ఏడు (7) రోజులలోపు పొన్నూరు పురపాలక సంఘ కార్యాలయమునకు దాఖలు చేయవలెనని తెలియజేయడమైనది.

సం॥ కమిషనరు
పొన్నూరు పురపాలక సంఘం.



బస్సులను పూర్తి కండీషన్‌లో ఉంచాలి : డిపిటిఒ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మహిళలకు వచ్చేనెల 15 నుండి ఆర్‌టిసిలో ఉచిత బస్సు పథకం ప్రారంభం నేపథ్యంలో బస్సులను పూర్తి స్థాయి కండీషన్‌లో ఉంచాలని సిబ్బందికి పల్నాడు డిపిటీవో అజితకుమారి సూచించారు. మాచర్ల డిపోను సోమవారం సందర్శించిన ఆమె అధికారులు, ఉద్యోగులతో సమావేశమయ్యారు. ప్రయాణాలకులకు ఇబ్బంది కలగకుండా బస్సులను నడపాలని, ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేయాలని కోరారు. సమావేశంలో డిపో మేనేజర్ వీరాస్వామి పాల్గొన్నారు.

మాస్టర్‌ప్లాన్‌లో అభ్యంతరాలుంటే తెలపండి

ప్రజాశక్తి - మాచర్ల

నూతనంగా రూపొందించిన మాచర్ల పట్టణ మాస్టర్ ప్లాన్‌లో ఎవైనా సూచనలు, అభ్యంతరాలుంటే తెలపాలని మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు సోమవారం ఒక ప్రకటనలో కోరారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయం నందు మాస్టర్ ప్లాన్ ల్యాండ్ యూజ్ మ్యాప్‌ను ప్రజల పరిశీలనార్థం నోటీస్ బోర్డులో ఉంచామని, పట్టణ పరిధిలోని అన్ని సర్వే నంబర్ల భూ వినియోగాలను వివరించే మ్యాప్‌లను మున్సిపాలిటీ, వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. అభ్యంతరాలు, సూచనలను మున్సిపల్ కమిషనర్‌కు లిఖిత పూర్వకంగా వచ్చేనెల 26వ తేదీలోపు తెలపాలని కోరారు.

మట్టి తోలకానికి అనుమతి కోసం అధికారుల వినతి

ప్రజాశక్తి - మాచర్ల

ప్రభుత్వం పట్టణ, మండల పరిధిలో పేదలకు ఇచ్చిన స్థలాల్లో గృహ నిర్మాణానికి అవసరమైన మట్టిని తోలుకునేందుకు అనుమతులివ్వాలని హౌసింగ్ డీఈ నాయక్, ఏఈ మరియదాసు కోరారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో వినతిపత్రాన్ని ఇచ్చారు. లబ్ధిదారులు బేస్‌మెంట్‌లో మట్టి నింపుకొనుటకు ఇబ్బంది పడుతున్నారని, పరిష్కారం చూపాలని తహశీల్దార్ కిరణ్‌కుమార్‌ను కోరగా తహశీల్దార్ సానుకూలంగా స్పందించారు.

ఇండో-నేపాల్ అథ్లెటిక్స్ పోటీల్లో

ఎంపిఆర్‌డిసి విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నేపాల్‌లోని పొక్రాలో నిర్వహించిన ఇండో-నేపాల్ ఇంటర్నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో విజయపురిసౌత్ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభను చాటించారు. 200 మీటర్ల పరుగులో జొన్నలగడ్డ నాగరవీంద్ర, 100 మీటర్ల పరుగులో అంజి నాయక్, లాంగ్‌జంప్‌లో హరికృష్ణ నాయక్ బంగారు పతకాలు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ షేక్.నయీమ్ భాను, అధ్యాపకులు అభినందించారు.



మళ్లీ వస్తా.. అప్పటికి పిల్లల సామర్థ్యం పెరగాలి : కలెక్టర్



ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

చదవడం, రాయటంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని డిఈఒ చంద్రకళను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేట మండలంలోని లింగంగుంట్ల గ్రామ పరిధిలోని శంకరభారతిపురం జెడ్‌పి పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. కొద్దిరోజుల్లో మళ్లీ వస్తానని అప్పటికి విద్యార్థుల సామర్థ్యంలో మెరుగుదల ఉండాలని ఆదేశించారు గతేడాది పదో తరగతి పరీక్ష ఫలితాల ఆధారంగా సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయులతో మాట్లాడారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు ఉండాలని సూచించారు. డివైఇఒ సుభాని, ఎంఇఒ ఎస్.నాగేశ్వరావు, హెచ్‌ఎం పి.పార్వతి పాల్గొన్నారు.



పదో తరగతి విద్యార్థులకు మెటీరియల్ ఆవిష్కరణ

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు అన్నారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్రధాన ప్రశ్నలు, సమాధానాలతో కూడిన మెటీరియల్‌ను కలెక్టర్ సోమవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ మెటీరియల్‌ను ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే ప్రతి విద్యార్థికీ అందజేయాలని ఆదేశించారు. గతేడాది అందించిన మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడిందని గుర్తు చేశారు. ఫలితాల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలపాలని, ఆ దిశగా బోధనా ప్రమాణాలను పాటించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా రెవెన్యూ అధికారి మురళి, డిఇఒ చంద్రకళ పాల్గొన్నారు.

కలెక్టర్ గ్రీవెన్సకు 148 అర్జీలు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) వేదికలో అందిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. నరసరావుపేటలోని కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుండి 148 అర్జీలను కలెక్టర్‌తోపాటు ఇతర అధికారులు స్వీకరించారు. వీటి పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దని, రీ-ఓపెన్ కాకుండా పరిష్కరించాలని కలెక్టర్ చెప్పారు.

సంక్షేమ హాస్టళ్లను మండల ప్రత్యేకాధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అధికారుల సమావేశంలో కలెక్టర్ ఆదేశించారు. మార్గదర్శకులు, బంగారు కుటుంబాల ఎంపిక కోసం నిర్వహిస్తున్న పి4 గ్రామ సభలను పర్యవేక్షించాలన్నారు. సాగర్ నీటి విడుదల చేయనున్న విషయాన్ని స్థానికంగా ప్రచారం కల్పించాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన విత్తనాలు, ఎరువులు రైత సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి అక్రమాలకు తావు లేకుండా చూడాలన్నారు. అనధికారిక పొగాకు నియంత్రించాలని, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలని చెప్పారు.

ఎస్పీ గ్రీవెన్స్‌కు 96 ఫిర్యాదులు

ప్రజాశక్తి - నరసరావుపేట



స్థానిక పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి 96 ఫిర్యాదులను ఎస్పీ కె.శ్రీనివాసరావు స్వీకరించారు. పలువురికి అర్జీలు రాయడంలో పోలీసు సిబ్బంది సహకరించగా దూర ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదార్లకు భోజనాలూ ఏర్పాటు చేశారు.

తన భర్త మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని తనను ప్రతిరోజూ హింసిస్తున్నాడని నకరికల్లు మండలం దేచవరం గ్రామానికి చెందిన సిరికొండ నాగలక్ష్మి ఫిర్యాదు చేశారు. హింసలు భరించలేక పుట్టింటికి పారిపోయి వచ్చానని, భర్త దగ్గరున్న తన కుమారుడుని ఇప్పించాలని కోరారు.

తమ డబ్బును బ్యాంకులో జమచేయకుండా సొంతానికి వాడుకోవడమే కాకుండా ప్రశ్నించినందుకు దుర్భాషలాడి బెదిరించారని రాజుపాలెం మండలం చౌటపాపాయపాలేనికి చెందిన ప్రమీలరాణి, నాగరాజు దంపతులపై పలువురు మహిళలు ఫిర్యాదు చేశారు. తాము రాజీవ్ మహిళా పొదుపు గ్రూపు సభ్యులమని, స్త్రీ నిధి రుణంగా రూ.2.50 లక్షలు, బ్యాంకు ద్వారా రూ.5 లక్షలు రుణం తీసుకున్నామని, వీటికి సబంధించిన కిస్తీ డబ్బులను ప్రతినెలా గ్రూపు సెకండ్ లీడర్ అయిన ప్రమీల రాణికి ఇస్తున్నామని, అయితే ఆమె 19 నెలల డబ్బులను బ్యాంకులో చెల్లించడం లేదని తెలిసి నిలదీయగా 'ఏం చేస్తారో చేసుకోండి' అంటూ ప్రమీల రాణి, ఆమె భర్త బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఐద్వా సంతకాల సేకరణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి

స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పలుచోట్ల ఐద్వా ఆధ్వర్యంలో ప్రజల నుండి సంతకాలు సేచరించారు. పట్టణంలో 21వ వార్డులో సంతకాల సేకరణ చేపట్టగా ఐద్వా నాయకులు డి.విమల మాట్లాడారు. ఇప్పటికే రూ.15 వేల కోట్ల విద్యుత్ భారాలు వేశారని, వీటికి ఇంకా పెంచడానికి, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించడానికి స్మార్ట్ మీటర్లు తెస్తున్నారని విమర్శించారు. ఈ కుట్రలను అడ్డుకునేందుకు ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని, అందులో భాగంగా 5న సచివాలయాల వద్ద ధర్నాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుధా, భారతి పాల్గొన్నారు.



7న విద్యుత్ కార్మికుల చలో విజయవాడ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

సంస్థనే నమ్ముకుని రెండు దశాబ్ధాలుగా చాలీచాలని జీతాలతో పని చేస్తున్న విద్యుత్ కార్మికులకు వేతనాలు పెంచాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు జె.రాజశేఖర్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై వచ్చే నెల 7న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ మేరకు వాల్‌పోస్టర్లను నరసరావుపేటలోని సిఐటియు కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, డిస్కంలలో షిఫ్ట్ ఆపరేటర్లుగా, వాచ్‌మెన్‌లుగా, కంప్యూటర్ ఆపరేటర్లుగా, బిల్ కలెక్టర్లు, స్టోర్ హమాలీలు, మీటర్ రీడర్లుగా, ఎస్పీఎం, సిబిడి గ్యాంగ్‌మెన్‌లుగా రకరకాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారని, వీరికి ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు దక్కక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విధుల్లో ఉండగా ప్రమాదవశాత్తు గాయపడినా, మరణించినా ఆర్థిక సాయం అందకపోవడంతో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణాలో కార్మికులను సంస్థలో విలీనం చేసి రూ.36 వేలు వేతనం, వైద్య సదుపాయం, రూ.కోటి ప్రమాదబీమా కల్పిస్తున్నారని, ఏపీలోనూ అమలు చేయాలని కోరారు. సమస్యలపై సిఎం, మంత్రులు, ఉన్నతాధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని విమర్శించారు.



నరసరావుపేటలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్రంలో 23500 మందికి కార్మికులను రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం రూ.46 వేలు, 2022 పిఆర్సి ఎరియర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అన్‌స్కిల్డ్ కార్మికులకు, ఐటిఐ విద్యార్హత ఉన్నవారిని స్కిల్డ్ ప్రమోట్ చేసి పాత ఆపరేటర్‌లతో సమానంగా వేతనం ఇవ్వాలన్నారు. వేతనంతో కూడిన సెలవులు ఇవ్వాలని, బిల్ కలెక్షన్ ఎజెంట్లకు, ఎస్.పి.ఎం కార్మికులకు, విద్యుత్ స్టోర్ హమాలీలకు పీస్ రేటు రద్దుచేసి కనీస వేతనాలు చెల్లించాలని, మీటర్ రీడర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కారుణ్య నియామకాలు చేపట్టాలని, కొత్తగా నిర్మించిన సబ్ స్టేషన్‌లలో ఖాళీలను భర్తీ చేసి ప్రతి సబ్ స్టేషన్‌కు నైట్ వాచ్‌మెన్‌ను కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఏపూరి గోపాలరావు, షేక్ సిలార్ మసూద్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని పిల్లుట్ల రోడ్డులో చలో విజయవాడ పోస్టర్లను జె.రాజశేఖర్, ఇతర నాయకులు ఆవిష్కరించారు. విద్యుత్ సౌధం వద్ద ధర్నాకు కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు ప్రసాదరావు, టి.శ్రీనివాసరావు, రామకృష్ణ, బిక్షాలు, రామారావు, బాబు పాల్గొన్నారు.

వాహనాల రద్దీతో.. గ్రామస్తుల ఇక్కట్లు


కుంచనపల్లిలో పెరిగిన వాహనాల రద్దీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

అసలే ఇరుకు రోడ్లు.. ఆపై వాహనాల రద్దీ.. గత ఐదు రోజులుగా ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో వాహనాల రద్దీతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామం నుండి కేఎల్‌యు వైపు వెళ్లే పిడబ్ల్యుడి బకింగ్ హౌమ్ కెనాల్ కట్ట రోడ్డు వెడల్పు చేసేందుకు, సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతూ ఆర్ అండ్ బి అధికారులు కేఎల్‌యు వెళ్లే రోడ్డు పూర్తిగా మూసి వేశారు. దీంతో ప్రాతూరు రోడ్డు జాతీయ రహదారి నుండి కేఎల్‌యు విద్యార్థులు, సామాన్య ప్రయాణికులు కుంచనపల్లి నుండి ప్రయాణం చేయాల్సి రావడంతో గ్రామంలో ట్రాఫిక్ మరింతగా పెరిగింది. ఒకవైపున పదుల సంఖ్యలో ప్రైవేటు స్కూల్స్, కాలేజీల బస్సులు ప్రయాణంతో గ్రామంలోని రోడ్డు మలుపుల వద్ద అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పిడబ్ల్యుడి కాల్వకట్ట రోడ్డు నిర్మాణం పూర్తయ్యేంతవరకు గ్రామంలో ట్రాఫిక్ ఇబ్బందులు తప్పవని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి- తాడేపల్లి

స్థానిక బ్రహ్మానందపురం కె.సి.వర్క్స్ ఉన్నత పాఠశాల, (కృష్ణా సిమెంట్ వర్క్స్ 1987.....1988) 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక సోమవారం ఉత్సాహ వాతావరణంలో జరిగింది. చిన్న తనంలో చదువుకొని విడిపోయి 40 సంవత్సరాల ఎక్కడెక్కడో విదేశాలలో దూరప్రాంతా నుండి వచ్చి అందరూ తిరిగి కలుసుకొని ఆనందంగా గడిపారు. చిన్ననాటి స్నేహితులు అందరూ ఒక వేదికపై కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమర వేసుకున్నారు. టీచర్లతో వారికీ ఉన్న అనుబంధాన్ని, ఆత్మీయతను పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయులు, తాడిబోయిన నాగేశ్వరావు, (టి. ఎన్.ఆర్) కొల్లి నాగేశ్వరావు (కె.ఎన్.ఆర్)లను సన్మానించారు. చిన్న తనంలో స్కూల్ ఆవరణలో ఐస్ ఫ్రూట్స్ అమ్మిన తాతరావు బాబాయ్, స్కూల్ అటెండర్ (ప్యూన్) గణేష్‌ను కూడా శాలువాతో సన్మానంచారు. ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు షేక్ షౌకత్ అలీ ఖాన్, బెజ్జం రామకృష్ణారావు, మరియదాస్, సిరిపల్లి సంజీవ రావు, బిక్నానాయుడు రామాంజనేయులు నిర్వహించారు.


వినపతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ఫిర్యాదు చేసి ఏడాదైనా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - తెనాలి : రోడ్డు నిర్మాణంపై ఏడాది క్రితం ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని, పన్ను చెల్లింపుదారుల హక్కులను విస్మరిస్తున్నారని సిపిఎం తెనాలి ఏరియా కార్యదర్శి కె.బాబు ప్రసాద్ ఆరోపించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారుల నిర్లక్ష్యంపై ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాబు ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలోని 28వ వార్డు కైలాస్ భవన్ రోడ్డు నుంచి 500 మీటర్ల మేర సిమెంటు రోడ్డు నిర్మాణానికి 2024 జూన్ 15న సబ్ కలెక్టర్ కార్యాలయంలో, జూలై 29న, ఆగస్టు 12న మున్సిపల్ కమిషనర్‌కు, తిరిగి సెప్టెంబర్ 2న సబ్ కలెక్టర్కు అర్జీలు సమర్పించామని చెప్పారు. నేటి వరకు అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని అన్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం పన్ను చెల్లింపుదారులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, ఇప్పటికైనా రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. షేక్ హుస్సేన్ వలి మాట్లాడుతూ 150 కుటుంబాల వారు ఇబ్బంది పడు తున్నారని, అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరారు.

స్మార్ట్ మీటర్లతో అదనంగా బిల్లులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో కేటగిరి 2లో స్మార్ట్ మీటర్లను విద్యుత్ అధికారులు బిగిస్తున్నారు. అనేక చిన్న చిన్న షాపులు కూడా స్మార్ట్ మీటర్లకు ముందు ఉన్న కరెంటు బిల్లు కంటే అదనంగా బిల్లు వస్తున్నాయని విద్యుత్ వినియోగదారులు వాపోతున్నారు. మంగళగిరిలో కళ్ళజోళ్ళ షాపుకు బిల్లులు గతం కంటే 30 శాతం అదనంగా వస్తుందని తెలిపారు. ఈ సంవత్సరం మార్చి నెలలో 3259 బిల్లు రాగా అదే బిల్లు స్మార్ట్ మేటర్ బిగించిన తర్వాత మే నెలలో 4550 బిల్లు వచ్చినట్లుగా వాపోయారు. అది గాక రెండు సార్లు ఏసిడి పేరుతో 9000 రూపాయలు చెల్లించాలని బిల్లు రావడంతో చెల్లించినట్లు తెలిపారు. ఇది ఎందుకు చెల్లించాలో విద్యుత్ అధికారులు తెలపడం లేదని వాపోయారు. ఆదేవిధంగా మంగళగిరిలో మరొక బిల్లు స్మార్ట్ మీటర్లకు ముందు నాలుగు వేల రూపాయలు వచ్చేదని, స్మార్ట్ మేటర్ పెట్టిన తర్వాత 11,000 వచ్చిందని వినియోగదారుడు తెలిపాడు. 11 వేల రూపాయలు చెల్లించిన తర్వాత విద్యుత్ అధికారులను అడిగితే ఈ వచ్చే నెలలో అలా రాదని చెప్పారని వాపోయాడు. మరలా 14 వేల రూపాయలు బిల్లు వచ్చిందని లబోదిబో మంటున్నాడు. ఇదేవిధంగా మంగళగిరిలో స్మార్ట్ మీటర్లు బిగించిన కేటగిరీ 2 కింద ఉన్న సర్వీసుల్లో బిల్లు వస్తున్నాయని వినియోగదారులు వాపోతున్నారు.



స్మార్ట్ మీటర్ బిగించిన తర్వాత వచ్చిన విద్యుత్ బిల్లులు

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కమిషనర్‌కి సిపిఎం వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

స్థానిక గండాలయ పేటలోని ఎస్టీ కాలనీలో 80 ఏళ్లుగా ఇల్లు చేసుకొని నివాసముంటున్న పేదలకు ఇల్లు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. అధికారులు, టిడిపి నాయకులు ఈ ప్రాంతంలో తిరిగి పేర్లు రాశారని తెలిపారు. 150 మంది కుటుంబాలు ఉండగా కేవలం 40 మంది కి మాత్రమే నమోదు చేశారని విన్నవించారు. ఖాళీ స్థలాలకు డబ్బులు తీసుకుని రాసినట్లుగా విన్నవించారు. అర్హులైన 150 మంది పేర్లు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వి.వి.జవహర్‌లాల్. జిల్లా నాయకులు ఎస్.ఎస్.చెంగయ్య, సీనియర్ నాయకులు జె.వి.రాఘవులు, పి బాలకృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలాజీ పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

మహిళలకు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్

వక్ఫ్ బోర్డ్ రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ అజీజ్ - బాజీ బాబా దర్గా ప్రతిష్టకు భంగం కలిగిస్తే సహించేది లేదు

ప్రజాశక్తి - పెదకాకాని

రాష్ట్రవ్యాప్తంగా వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో మైనారిటీ మహిళలకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలు నిర్వహించి సర్టిఫికెట్లతో పాటు కుట్టు మిషన్లు అందిస్తామని ఆంధ్రప్రదేశ్ వక్ఫ్ బోర్డు రాష్ట్ర చైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలియజేశారు. సోమవారం స్థానిక బాజీ బాబా దర్గాను ఆయన సందర్శించారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం దర్గా పరిసరాలను మొత్తం ఆయన కలియ తిరిగారు.దర్గా పరిసరాల్లో ఉన్న అపరిశుభ్రత ను చూసి ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దర్గా పరిసరాలలో తాగునీరు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలకు డబ్బులు వసూలు చేయటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 537 సంవత్సరాల గణ చరిత్ర గలిగిన బాజీ బాబా దర్గా అనేక అంతర్గత విభేదాలతో కీర్తిని దిగ జారుస్తుంటే చూస్తూ ఊరుకోమన్నారు. దర్గాలో జరుగుతున్న అంతర్గత విభేదాల గురించి పలు వార్తాపత్రికల ద్వారా తమ దృష్టికి వచ్చిందని, వాటిని పరిశీలించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. రెండు కోట్ల నిధులతో ప్రణాళిక ప్రకారం దర్గాలో అభివృద్ధి పనులు చేయనున్నట్లు అజీజ్ తెలిపారు. దర్గాను పూర్తి స్థాయి పర్యటక కేంద్రంగా మారుస్తామన్నారు. అనంతరం దర్గా పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న కుటుంబాలతో మాట్లాడి దర్గా పవిత్రతకు పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర అనేక సార్లు దర్గా అభివృద్ధి కార్యక్రమాల గురించి తమ దృష్టికి తెచ్చారని, దర్గా అభివృద్ధికి పూర్తి స్థాయి చర్యలు తీసుకుంటామని అజీజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మోసిన్, దర్గా కార్యనిర్వహణాధికారి కాజా మస్తాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్


తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న పూలే కాలనీవాసులు

సమస్యలు పరిష్కరించాలని పూలే కాలనీ వాసుల వినతి

ప్రజాశక్తి - తెనాలి రూరల్

తమ సమస్యలు పరిష్కరించాలని స్థానిక పూలే కాలనీ వాసులు తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణకు సోమవానం వినపత్రం అందజేశారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నాలుగు అర్జీలు స్వీకరించినట్లు తహశల్దార్ కె.వి.గోపాలకృష్ణ తెలిపారు. సోమవారం నిర్వహించిన పిజిఆర్ఎస్‌లో ప్రజలు తమ సమస్యలపై వినతులు సమర్పించారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరిస్తామని తహశీల్దార్ గోపాలకృష్ణ తెలిపారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న కెవిపిఎస్ నాయకులు

కెవిపిఎస్ మహాభలను జయప్రం చేయండి

ప్రజాశక్తి - మంగళగిరి

ఆగస్టు మూడో తేదీన మంగళగిరిలో జరిగే కెవిపిఎస్ ఆరవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం మంగళగిరి పట్టణంలోని పాత మంగళగిరిలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ పట్టణ కార్యదర్శి వై.కమలాకర్, కెవిపిఎస్ నాయకులు జె.నవీన్ ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని అన్నారు. వచ్చేనెల మూడో తేదీన మంగళగిరి కెవిపిఎస్ కార్యాలయంలో కెవిపిఎస్ జిల్లా మహాసభలు సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు.. సామాజిక న్యాయం అనే అంశంపై మంగళగిరిలో సెమినార్ జరుగుతుందని తెలిపారు. సదస్సులో డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొని ఉపన్యాసం చేస్తారని తెలిపారు. అదేవిధంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సామ్యేల్ ఆనందకుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ ప్రసంగిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జి.సాంబయ్య, కె.కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు చెంగయ్య

క్లాప్ ఆటో డ్రైవర్ల సమ్మె విరమణ

ప్రజాశక్తి - మంగళగిరి

కొన్ని రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ క్లాప్ ఆటో డ్రైవర్లు సమ్మెను సోమవారం విరమించారు. పిఎఫ్, ఈఎస్ఐ, తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సమ్మె చేశారు. ఈ సందర్భంగా సోమవారం మంగళగిరి సీఐటీయూ కార్యాలయంలో క్లాప్ ఆటో డ్రైవర్ల విస్తృత సమావేశం జరిగింది. సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్.ఎస్.చంగయ్య మాట్లాడుతూ కొన్ని రోజులుగా చేస్తున్న సమ్మె విరమించినట్లు తెలిపారు. కాంట్రాక్టర్‌తో జరిగిన చర్చల్లో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రతినెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ తో సమ్మె చేశారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, క్లాప్ ఆటో డ్రైవర్స్ యూనియన్ నాయకులు రవి, శివ తదితరులు పాల్గొన్నారు.



సిబ్బందితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

డిఆర్‌డిఏ కార్యాలయాన్ని ఎమ్మెల్యే పరిశీలన


ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోటప్పకొండలోని జిల్లా గ్రామీణాభివద్ధి సంస్థ (డిఆర్డిఏ) కార్యాలయాన్ని సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పరిశీలించారు. ఇటీవల ఈ కార్యాలయ భవనానికి చేసిన మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. డిఆర్‌డిఎ కార్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్ నిర్వహిస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు డిఆర్‌డిఎ సిబ్బందితో మాట్లాడుతూ కార్యాలయ నిర్వహణ, అభివృద్ధి పనుల గురించి చర్చించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తా అంకమ్మ చౌదరి, వాసిరెడ్డి రవి, కొల్లి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఆర్‌పిలకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పట్టణంలోని 33వ వార్డులోని ఆర్‌పిలకు సోమవారం టీడీపి నాయకులు ప్రభుత్వ ట్యాబులను పంపిణీ చేశారు. ప్రతి మహిళను పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం మెప్మా ఆన్‌లైన్ సేవలను సులభతరం చేయనుందన్నారు. బ్యాంకు లావాదేవీలు అప్లోడ్ చేసేందుకు ఈ ట్యాబులు ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లిపాక చంద్రశేఖర్, పల్నాడు జిల్లా సమైక్య అధ్యక్షురాలు షేక్. అఖిల, టూటౌన్ టిఎల్ఎఫ్ సెక్రటరీ మల్లేశ్వరి, ముప్పాల నరసింహారావు, మోదుగుల సుబ్బారావు, ఆర్పీలు నాగవేణి, వేములమ్మ, మహిళలు పాల్గొన్నారు.



కుట్టు మిషను అందచేస్తున్న

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

లయన్స్ క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమనీ సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయాలని సత్తెనపల్లి మండల విద్యాశాఖ అధికారి ఎ.శ్రీనివాసరావు అన్నారు. సత్తెనపల్లి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. లయన్ పొన్నెకంటి కిషోర్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఇఓ హాజరయ్యారు. ప్రమాణ స్వీకారోత్సవానికి సీనియర్ లయన్ కంబాల వెంకటేశ్వరరావు, ఇండక్షన్, ఇన్‌స్టలేషన్ ఆఫీసరుగా వ్యవహరించారు. నూతన అధ్యక్షునిగా బండ్లమూడి వీరాంజనేయులు, కార్యదర్శిగా ముద్దా రమేష్, కోశాధికారిగా బత్తుల రోశయ్యతో పాటు ఉపాధ్యక్షులుగా పెద్దింటి వెంకటేశ్వర్లు, గుర్రం మహేశ్వరరావు, కె.రాజశేఖర్, జాయింటు కార్యదర్శిగా తోటపద్మ, డైరెక్టర్లుగా యం.వెంకటేశ్వరరావు, కర్నాటి వెంకటరెడ్డి, పి.రామకోటయ్య, టి.భావన్నా రాయణ, వై.పి మురళీకష్ణ, డి.శ్రీనివాసరావు,కె విష్ణు,కొండవీటి రాజు ప్రమాణం చేశారు. అనంతరం నూతన కార్యవర్గం సేవా కార్యక్రమాలలో భాగంగా షేక్ మస్తాన్‌వలి ఆర్థిక సాయంతో పేదవారికి కుట్టుమిషను, పేద మహిళలకు, వృద్ధులకు చీరెలు, దుప్పట్లు, విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఉచితంగా అందించారు. తొలుత అబ్దుల్ కలాం, మెల్విన్ జోన్స్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వై.పి.మురళీకృష్ణ, మంచికంటి వెంకటేశ్వర రావు, లయన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశారు... మంచినీరు మరిచారు !



మూనమాక రైల్వేస్టేషన్

ప్రజాశక్తి - రొంపిచర్ల

రైల్వేస్టేషన్ల అభివృద్ధిలో భాగంగా రైల్వేశాఖ ఆధ్వర్యంలో మూనమాక రైల్వేస్టేషన్ ఏడాదిన్నర కిందట అన్ని హంగులతో ముస్తాబైంది. అయితే కొద్దికాలానికే సమస్యలు వెంటాడుతున్నాయి. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు పది కిలోమీటర్ల పరిధిలో మూనమాక రైల్వే స్టేషన్ బ్రిటిష్ కాలంలో ఏర్పాటైంది. దశాబ్దాల కాలంలో ఏర్పాటైన రైల్వేస్టేషన్‌లో ఎన్నో సమస్యలు. ఇక్కడ రైళ్లు ఆగవు. రోజుకు ఒకటో రెండోప్యాసింజర్లు మాత్రం నిముషం పాటు ఆగి ప్రయాణికులను ఎక్కించుకుని పోతుంటాయి. ప్రస్తుతం రొంపిచర్ల స్టేషన్ అందుబాటులోకి రాకమునుపు అటు రాయలసీమకు ఇటు ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లా లకు ప్రయాణీకులకు ఈ స్టేషన్ దిక్కుగా ఉండేది. ఈ మార్గంలో

రైల్వే స్టేషన్లో పాముల సంచారం..?!

డబుల్ ట్రాక్ నిర్మాణం కావడంతో శిధిలావస్థలో ఉన్న స్టేషన్ను గుర్తించిన రైల్వే ఉన్నతాధికారులు స్టేషన్ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. రూ.లక్షలు వెచ్చించి పాత స్టేషన్ స్థానంలో అన్ని హంగులతో నూతన భవనం, రెండవ ఫ్లాట్ నిర్మించి 2003 నవంబర్ 3వ తేదిన పున: ప్రారంభించారు. అయితే స్టేషనులో మంచినీటి సరఫరా మరిచారు. దీంతో స్టేషన్‌కు వచ్చే ప్రయాణీకుల దాహార్తి తీర్చుకునే అవకాశం లేకుండా పోయింది. మానవతా దృక్ప థంతో స్టేషన్లో పని చేసే అధికారులు, సిబ్బంది తమ అవస రాలకు తెచ్చుకున్న నీటిని తమకు ఇస్తున్నారని ప్రయాణీ కులు చెబుతున్నారు. కాగా నూతనంగా నిర్మించిన అనతి కాలంలోనే స్టేషన్ భవనం పైకప్పు పెచ్చులూడుతున్నాయి. గాలికిరేకులు లేచిపోయాయి. స్టేషన్‌పరిధిలో చెట్ల పొదలు, సాగుభూములు అధికంగా ఉండటంతో విషసర్పాలు సంచరిస్తున్నట్లు చూసిన వారు తెలిపారు. మరుగుదొడ్లు వినియోగంలో లేవు. ఇదే విషయమై ప్రజాశక్తిస్టేషన్ సూపర్ వైజర్ (యస్‌యస్) హిన్నోబెహరాను సంప్రదించగా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. త్వరలోనే సమస్యలను పరిష్కరించి ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పూర్తయిన బుగ్గవాగు గేట్ల మరమ్మతులు



గేట్లకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - రెంటచింతల

నాలుగు జిల్లాల రైతులను కొన్ని సంవత్సరాలుగా పట్టి పీడిస్తున్న సమస్య నేడు ఒక కొలిక్కి వచ్చింది. జలాశయంలో నీటిని నిల్వ చేసినా లీకేజీ అవుతుండడంతో సాగునీటి కోసం అన్నదాతలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు నేటితో తొలగిపోయాయి. తుప్పు పట్టిన 3,6 నెంబర్ల క్రస్ట్ గేట్లు స్థానంలో నూతన గేట్లను అమర్చారు. మాచర్ల, గురజాల ఎమ్మెల్యేలు యరపతినేని శ్రీనివాసరావు, జూల కంటి బ్రహ్మానందరెడ్డి అన్నదాతలు ఎదుర్కొంటున్న సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి రూ.60లక్షల నిధులు మంజూరు చేయించారు. రిజర్వాయర్‌కు సంబంధించి ఆరు క్రస్ట్ గేట్లకు గాను మూడు, ఆరో నెంబర్ గేట్ల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేసి వృధా పోతున్న నీటిని అరికట్టామని ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పులుకూరి కాంతారావు తెలిపారు. మరో రెండు క్రస్ట్ గేట్లను మార్చాల్సిన అవసరం ఉందనీ, ఈ మేరకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. 10 హెచ్‌పి సామ ర్థ్యం కలిగిన ఆరు మోటార్లకు మరమ్మతులు చేశామన్నారు. సమావేశంలో డిసి చైర్మన్లు చావా రామారావు యాగంటి రామారావు పాల్గొన్నారు.

హెపటైటిస్‌పై అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రపంచ హెపటైటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఏఎం రెడ్డి మెమోరియల్ కళాశాల ఆఫ్ ఫార్మసీ కళాశాలలో అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల కార్యదర్శి శాంతి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ హెపటైటిస్-బీ వ్యాధి సోకకుండా ముందస్తుగా వ్యాక్సిన్ చేయించుకోవడం మంచిదన్నారు. వ్యాధి సోకిన తర్వాత నయంకావడం కష్టమన్నారు. వయస్సుతో, సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు వ్యాక్సిన్లు చేయించుకోవాలన్నారు. కుటుంబంలో ఒకరికి వ్యాధి ఉంటే ఇతర కుటుంబ సభ్యులకు వ్యాధి సోకకుండా వ్యాక్సిన్ ద్వారా నివారించవచ్చున్నారు. హైపిటైటిస్- సీ వ్యాధికి వ్యాక్సిన్ లేదని కాని వ్యాధిని ముందస్తుగా చికిత్స తీసుకుంటే ప్రాణాపాయం



హెపటైటిస్‌పై అవగాహన కల్పిస్తున్న ఫార్మసీ విద్యార్థులు

తప్పుతుందని వివరించారు. వ్యాధి నివారణకు టీకాలు, పరిశుభ్రత, అవగాహన కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు హెల్త్‌క్యాంప్, పోస్టర్ ప్రదర్శనలు, చిన్న నాటకాల ద్వారా హెపటైటిస్‌పై సందేశాలను ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.భార్గవ భూషణ్‌రావు, ఎన్ఎస్ఎస్ యూనిట్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.అశోక్‌కుమార్ రెడ్డి, విద్యార్థులు, అధ్యాపక అధ్యాపకేత్ర సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

450 మందికి వైద్యసేవలు

ప్రజాశక్తి - క్రోసూరు

సహదయ సేవా ఫౌండేషన్, విజయశ్రీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, గుంటూరు వారి ఆధ్వర్యంలో ఆదివారం క్రోసూరు మండలం అనంతవరంలో జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి రోగులు పెద్ద సంఖ్యలో హాజ రయ్యా రు. శిబిరాన్ని సేవా ఫౌండేషన్ ప్రతినిధి పోతరాజు శ్రీనివాస రావు (పట్టీలశీను) ప్రారంభించారు. సుమారు 450 మందికి శిబిరంలో వైద్య సేవలు అందించారు. అన్నిరకాల వైద్యపరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలతో శిబిరానికి హాజరైన వారికి వైద్యపరీక్షలు చేశారు. శిబిరంలో జనరల్ సర్జరీ, గైనకాలజీ, న్యూరాలజీ, డెర్మటాలజీ, పాలిడ్రామా, న్యూరాలజీ, ఇఎన్టి, ఆర్థో పెడిక్స్, ఇన్ఫక్టబిలిటీ, కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్స్ విభాగా లకు చెందిన డాక్టర్లు ఎం.ప్రసన్నకుమార్, మృదుల, కె.అపర్ణ స్వాతి, ఎన్.వి.పద్మిని, పధ్వీకృష్ణ సేవలు అందించారు. డాక్టర్ ఎం.ప్రసన్నకుమార్ మాట్లాడుతూ అనంతవరం గ్రామంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి నిరు పేదలకు సేవలు అందజేయడానికి సహకారం అందించిన సహదయ సేవా ఫౌండే షన్ వారిని అభినందించారు. భవిష్యత్తులో ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయగలరన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఫౌండేషన్ ప్రతినిధి పోతురాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ అనంతవరం గ్రామానికి పిలవగానే వచ్చి గ్రామంలో వైద్యశిబిరాన్ని నిర్వహించడానికి సహకరించిన వైద్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య శిబిరానికి అనుమతి ఇచ్చిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల యాజ మాన్యానికి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. శిబిరానికి హాజరైన వారందరికీ ఉచిత భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు.



బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో సోమవారం 23 మంది లబ్ధిదారులకు రూ,17లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ సహకారంతో నియోజకవర్గంలో ఏడాది కాలంలో రూ.10 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశామన్నారు. వైసిపి హయాంలో నరసరావుపేట పట్టణంలో టిడిపి కి చెందిన మధార్ అనే వ్యక్తిని తీవ్రంగా కొట్టడంతో కాళ్లు విరిగి పోయాయని ఈ విషయాన్ని ముఖ్య మంత్రి దష్టికి తీసుకెళ్లగా ఆర్థిక సాయంతో పాటు కుటుం బంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని భరోసా ఇచ్చా రన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కాసు బ్రహ్మానందరెడ్డికి నివాళి అర్పిస్తున్న వైసిపి నాయకులు

కాసు బ్రహ్మానంద రెడ్డి 116 జయంతి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

కుల మతాలకతీతంగా రాజకీయాలు చేసిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానంద రెడ్డి అని పట్టణ అధ్యక్షులు మాదల కిరణ్ అన్నారు. కాసు బ్రహ్మానంద రెడ్డి 116వ జయంతి సందర్భంగా సోమవారం పట్టణంలోని వైసిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి రాష్ట్రంలోని పలు జిల్లాలకు తాగు నీరే కాకుండా సాగునీరు అందించి లక్షలాది ఎకరాలు సాగులోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. 1968లో బిసి కులాల అభివృద్ధికి కృషి చేస్తూ అనంతరామన్ కమిషన్ ఏర్పాటు చేశారనీ, రెండేళ్ల తర్వాత బీసిలకు విద్యా, ఉద్యోగ రంగాల్లో 10సంవత్సరాల పాటు 20శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో 1793కూడ జారీ చేశారని అన్నారు. నాడు బీసిలకు కల్పించిన రిజర్వేషన్లను ఆధారం చేసుకుని బీసీలకు 33శాతం రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించారని అన్నారు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. కౌన్సిలర్లు అబ్దుల్లా, గుర్రం అప్పిరెడ్డి, కత్తెరపు వాసుదేవరెడ్డి, కాండ్రకుంట శ్రీనివాసరావు, జడ మార్తమ్మ, వైసిపి మండల కన్వీనర్ చింతా సుబ్బారెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు శివయ్య, మైనార్టీ సెల్అధ్యక్షులు బచ్చా మేస్త్రి, జిల్లా యూత్ సెక్రటరీ జబీర్, పట్టణ యూత్ అధ్యక్షులు మందాసుధీర్ పాల్గొన్నారు.



విద్యార్థులతో అక్షర్ లక్ష్మీరామయ్య, స్నేహ హస్తాలు సభ్యులు

టేబుల్ బుక్స్, ఆట వస్తువులు పంపిణీ

ప్రజాశక్తి - అచ్చంపేట

స్నేహ హస్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని ఆర్కేజీ పాలెం, పెద్దపాలెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టేబుల్‌బుక్స్, ఆట వస్తువులను పంపిణీ చేశారు. స్నేహ హస్తాలు కొన్ని ప్రభుత్వ పాఠశాలను దత్తత తీసుకుని విద్యార్థులకు నవోదయ ఎంట్రన్స్ బుక్స్ అందజేశారు. ఆ సంస్థ ప్రతినిధి కూరపాటి శివరాం కుమారుడు అక్షర్ లక్ష్మీరామయ్యతో కలిసి విద్యార్థులతో ముచ్చటించారు. తాను అమెరికాలో మూడోతరగతి చదువుతున్నాననీ, ఇటీవల ఇంగ్లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో ఛాంపియన్‌షిప్ సాధించినట్లు తెలిపారు. ఈ ఏడాది నవోదయాలో సీట్ సాధించిన ప్రతి విద్యార్థికి 100పౌండ్లు అందిస్తానని తెలిపారు. స్నేహ హస్తాలు కోఆర్డినేటర్ తాయి కరిముల్లా బాబు పాల్గొన్నారు.



నీరు నిల్వ ఉన్న ప్రాంతంలో గంబూషియా చేపలు వేస్తున్న అధికారులు

దోమల నియంత్రణకు గంబూషియా చేపలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని ప్రకాష్ నగర్,డ్రైవర్స్ కాలనీ, వివిధ ప్రాంతాల్లో అనగా నిల్వనీటి ప్రాంతాన్ని గుర్తించి వాటిలో దోమలు వ్యాప్తి చెందకుండా దోమ యొక్క గుడ్లు, లార్వాదశలో ఉన్నటువంటి దోమలను తినుటకు గంబూషియా చేపలను వైద్యాధికారులు, సిబ్బంది సోమవారం వదిలారు. ముఖ్యంగా ఈ మూడు ప్రాంతాల్లో 10 నిల్వ నీటి ప్రాంతాలను గుర్తించి డోలాస్ నగర్, ప్రకాష్ నగర్, డ్రైవర్స్ కాలనీ,రామయ్య కాలనీ,నులకపేట,తాడేపల్లి మహానాడు కొన్ని ప్రాంతాల్లో గంబూషీయా చేపలను నీటిలోనికే విడుదల చేశారు. ఈ సందర్భంగా తాడేపల్లి పి హెచ్ సి డాక్టర్ పి.శాంతకుమారి, డ్రైవర్ స్వామి, ప్రకాష్ నగర్ వైద్యాధికారి డాక్టర్ మానస మంజరి, తాడేపల్లి సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీ సుధీర్ కుమార్, సూపర్వైజర్ శ్రీనివాస్, శ్రీ లక్ష్మీ, ఏఎన్ఎంలు, ఆషా, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యకరమైన వాతావరణం అవసరం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఆరోగ్యకరంగా జీవించాలంటే ఆరోగ్యకరమైన వాతావరణం ఎంతో అవసరమని శ్రీ కోగంటి శివయ్య మునిసిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కప్పల రాజారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక చెంచుపేటలోని కెఎస్ఎం పాఠశాలలో ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సెమినార్ నిర్వహించారు. అనంతరం 22వ బెటాలియన్ ఎన్సిసి అధికారులు పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు రాజారెడ్డి, సహజసిద్ధమైన వాతావరణాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మంచి వాతావరణం పొందేందుకు ప్రకృతి వనరులైన గాలి, నీరు, నేలను కలుషితం చేయకుండా కాపాడుకోవాలని విద్యార్థు లకు సూచించారు. 22 ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఆకుల ఉదయ్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్సిసి అధికారి పరిశా సర్దార్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, అంబరీశుడు, 22 ఆంధ్ర బెటాలియన్ పిఎస్ స్టాఫ్ సుబేదార్ సేవాదేవ్, హవాల్దార్ అజయ్ పాల్గొన్నారు.



పుష్పరాజ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

మాజీ మంత్రి జె ఆర్ పుష్పరాజుకు నివాళి

ప్రజాశక్తి - పెదకాకాని

తెలుగుదేశం పార్టీ రాష్ట్రమాజీ ఉపాధ్యక్షుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, రాష్ట్ర ఆహార కమిషన్ మాజీ ఛైర్మన్ జె.ఆర్.పుష్పరాజ్ మూడవ వర్ధంతి సంస్మరణ సభ పొన్నూరు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగింది. భ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదేశాల మేరక సోమవారం స్థానిక టిడిపి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పుష్పరాజ్ చిత్రపటానికి పూలు మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పుష్పరాజ్ తమ జీవితకాలంలో చేసిన సేవలను గుర్తు చేసుకొని ఆయన అడుగుజాడల నడవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కూచిపూడి రాజేష్, బొల్లెద్దు సుశీలరావు, లింగంగుంట్ల సాల్మన్ రాజు,ఆత్మకూరు వెంకటేశ్వర్లు, కోడూరి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మానవవనరులు, ఐటి, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం, మంగళగిరి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 40 మంది మహిళలకు సోమవారం ఉచితంగా కుట్టుమిషన్లు, సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బోర్డు సభ్యురాలు టి జానకి దేవి, మంగళగిరి పట్టణ టీడీపీ ఉపాధ్యక్షురాలు వాసా పద్మ, మంగళగిరి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, మంగళగిరి పట్టణ తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు సింహాద్రి బేబీరాణి తదితరులు పాల్గొన్నారు.

237వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు



దీక్షల్లో కూర్చున్న కార్మికులు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 237వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి. వేముల దుర్గారావు, ఏఐఎఫ్టియు (న్యూ) నాయకులు కె.ఆదినారాయణ, యూనియన్ కార్యదర్శి కె. స్టీవెన్ ప్రారంభించారు. దీక్షలలో వేము రిబ్కా, బోందలపాట ి నవనీతమ్మ, బి.భూలక్ష్మి, ఎం.శారద, డి.రమణమ్మ కూర్చున్నారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గతంలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన కార్మికులు సమస్యను పరిష్కరించాలని కోరారు. పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే ఈ కార్యక్రమాన్ని వెంటనే చేపట్టి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో మహిళామండలి సభ్యులు వై.రమాదేవి, శివకుమారి, టి.దుర్గాభవాని, ఈశ్వరమ్మ, దర్శి నాగమల్లీశ్వరి, వి.లక్ష్మి, కార్మికులు యహొషువ, బి.సూర్యప్రకాశరావు, షేక్ సుభాని, ఇస్మాయిల్, వై.సాంబశివరావు, తుపాకుల నాగేశ్వరావు, పిచియ్య, ఆరిఫ్, ఎం.గురవయ్య, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను టీడీపీ నాయకులు సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. శ్రీలక్ష్మీనరసింహాస్వామి కాలనీకి చెందిన జన్నాదుల తిరుమలేశ్వరికి రూ. 4 లక్షల 52 వేలు, కొత్తపేటకు చెందిన షేక్ అబ్దుల్ రహమాన్‌కు రూ. 95,278 వేలు, టిప్పర్లబజార్‌కు చెందిన భావనారి సరస్వతికి రూ. లక్షా 23 వేలు, 1వ వార్డుకి చెందిన పారేపల్లి ఏడుకొండలకు రూ. 53,306 వేల విలువైన చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా మంగళగిరి పట్టణ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కారంపూడి అంకమ్మరావు, మాజీ కౌన్సిలర్ రంగిశెట్టి నరేంద్ర, 22వ వార్డు అధ్యక్షులు కాశీన కొండలు, ఒకటి రెండు వార్డుల అధ్యక్ష కార్యదర్శులు సైయినాథం శ్రీనివాసరావు, కట్టా దుర్గాప్రసాదు, ఫణిదపు మల్లేశ్వరరావు, పూజల శ్రీనివాసరావు, పల్లా ముసలయ్య, కొరముట్ల రాజా, వడిశా నరేష్, జూట్రు ఏడుకొండలు, సుఖమంచి గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభివృద్ధికి కృషి చేస్తా : ఛైర్మన్ జవ్వాది



యార్డ్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లను సత్కరిస్తున్న దానబోయిన

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి మార్కెట్ యార్డులో ఇటీవల నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన యార్డ్ ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, వైస్ ఛైర్మన్ యర్రగుంట్ల భాగ్యరావులను రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందర రావు యాదవ్ సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ జవ్వాది మాట్లాడుతూ మార్కెట్ యార్డు పరిధిలో రైతుల సమస్యలు పరిష్కరించి రైతుల అభివృద్ధికి కృషి చేస్తామని, తమపై నమ్మకంతో యార్డు బాధ్యతలు అప్పగించిన, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, రైతుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ అధికార ప్రతినిధి సుందర యాదవ్ మాట్లాడుతూ పార్టీలో మండల తెలుగు యువత అధ్యక్షునిగా ప్రారంభమై, వివిధ పార్టీ పదవులను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన కిరణ్ చంద్‌ను యార్డ్ ఛైర్మన్‌గా, కార్యకర్త స్థాయి నుంచి పార్టీలో వివిధ పదవులు నిర్వహించి దళిత వర్గాల్లోకి పార్టీని తీసుకెళ్లిన భాగ్యరావుకు వైస్ ఛైర్మన్‌గా బాధ్యతల అప్పగించిన రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేశం పార్టీ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్, దేశం నాయకులు దానబోయిన రామారావు, రుద్రు మురళీకృష్ణ, మర్రి యేసుబాబు, కొర్రపాటి రమణ, దానబోయిన శంకర్, కాకర్ల గంగయ్య, పిన్నిబోయిన నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణకు నూతన రోడ్డు మార్గానికి శ్రీకారం



మట్టి నమూనాలు సేకరించేందకు డ్రిల్లింగ్ చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - దుగ్గిరాల

తెనాలి నుండి విజయవాడ రహదారిపై ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటంతో నియంత్రించేందుకు రెండోవ లైను నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినది. స్థానిక పాతలాకుల వద్ద వరుసగా ఉన్న తుంగభద్ర (మద్రాసు) నిజాంపట్నం పడమర, గుడివాడ పంట కాలువలపై భారీ బ్రిడ్జి నిర్మించవలసి ఉన్నందున సోమవారం మట్టి నమూనాలు సేకరించేందుకు డ్రిల్లింగ్ ప్రారంభించారు. 1958లో తెనాలి విజయవాడ రోడ్డు మార్గం ఏర్పడినప్పుడు అప్పుడున్న ట్రాఫిక్ ను బట్టి సింగల్ రోడ్డును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాహనాల సంఖ్య గణనీయంగా పెరగటంతో రద్దీ బాగా పెరిగినది. తరచూ ప్రమాదాలు జరుగుతున్నవి. ఈ పరిస్థితిని దఅష్టిలో ఉంచుకొని క్రొత్త మార్గం ఏర్పాటుకు మంత్రి నారా లోకేష్ ఆదేశించడంతో అధికార యంత్రాంగం స్పందించి పాతలాకుల వద్ద వంతెన నిర్మించేందు మట్టి నమూనా సేకరించటం ప్రారంభించారు. కృష్ణాజిల్లా గన్నవరంకు చెందిన అన్వూర్ ల్యాబ్ సైట్ మేనేజర్ షేక్ సుభాని తెలిపిన వివరాల ప్రకారం 30 మీటర్ల లోతు వరకు మట్టి నమూనా సేకరించి టెస్ట్‌కు పంపిస్తారని తెలిపారు. పృథ్వి కన్‌స్ట్రక్షన్స్ గుంటూరుకు చెందిన సిబ్బంది మట్టి నమూనాలు సేకరించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఈ ప్రాంతంలో రెండు చోట్ల మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. రెండవ లైన్ పూర్తి అయితే ఈ ప్రాంత ప్రజల చిలికాల కోరిక నెరవేరుతుంది.




యార్డులో పోతలు పోస్తున్న హమాలీలు

నిలకడగా పసుపు ధరలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో సోమవారం పసుపు ధరలు నిలకడగా ఉన్నాయి. కొమ్ములు కనిష్ట క్వింటా ధర 9200, గరిష్ట ధర 10800, సగటున ధర 10200 రూపాయలు పలికాయి. దుంపలు కనిష్ట ధర 9200 గరిష్ట ధర 10,300 సగటు ధర పదివేల రూపాయలు పలికినవి. కొమ్ములు 463 క్వింటాళ్లు, దుంప 244 క్వింటాళ్లు మొత్తం 708 క్వింటాళ్ల అమ్మకాలు జరిగాయి.

కాంగ్రెస్ నాయకుడు మృతి



ఎడ్ల వెంకటరావు(ఫైల్)

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ జడ్పిటిపి ఎడ్ల వెంకట్రావు (88) ఆదివారం రాత్రి ఆయన స్వగ్రామం చిలువూరులోని మృతి చెందారు. 20 ఏళ్ల పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా, జడ్పిటిసిగా, నీటి సంఘాల అధ్యక్షులుగా పనిచేశారు. సోమవారం ఉదయం ఆయన మృతదేహాన్ని భద్రపరిచేందుకు తెనాలి మార్చురీకి తరలించారు. అమెరికాలో ఉన్న ఆయన సోదరుడు వచ్చిన అనంతరం మంగళవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహిస్తారని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆయనకు కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు.




వడ్రంగి కార్మికుడికి విరాళం అందజేస్తున్న టిడిపి నాయకులు

వడ్రంగి కార్మికుడికి చేయూత

ప్రజాశక్తి - దుగ్గిరాల

అనారోగ్యంతో బాధపడుతున్న స్థానిక అలీ నగర్‌కు చెందిన వడ్రంగి కార్మికుడు షేక్ కరీముల్లాకు తెలుగుదేశం పార్టీ నాయకుడు పఠాన్ జున్ను ఖాన్ వైద్య ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయల విరాళం సోమవారం అందించారు .ప్రభుత్వ దీష్టికి తీసుకెళ్లి పెన్షన్ ఇప్పిస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి కమిటీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కేశంనేని శ్రీ అనిత, ఉన్నం ఝాన్సీ, వెనిగళ్ళ కృష్ణప్రసాద్, జనసేన పార్టీ నాయకులు పసుపులేటి సాయి చైతన్య, స్థానికులు షేక్ సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు, విత్తనాలకు పెరిగిన డిమాండ్



ట్రాక్టర్లలో తరలిస్తున్న ఎరువులు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మూడు రోజుల నుండి వర్షాలు నిలిచి పోవడంతో అన్నదాతలు తిరిగి సాగుకు శ్రీకారం చుట్టారు దాదాపు 20 రోజుల క్రితం వేసిన వరి విత్తనాలు మొలకెత్తినవి కానీ వారం రోజుల లోపు చల్లిన విత్తనాలు కుళ్లి పోయినవి. దీనితో తక్కువ సమయంలో పంట కోతకు వచ్చే బిపిటి 5204 రకం విత్తనాలకు డిమాండ్ బాగా పెరిగింది. మరోపక్క మొలకెత్తిన నారు సక్రమంగా పెరిగేందుకు యూరియా ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. పొటాష్ 20: 20 అందుబాటులో ఉన్నప్పటికీ డిఎపి దొరకటం లేదని రైతులు తెలిపారు.

ఎంబిటిఎస్ కాలేజి అధ్యాపకురాలు స్వాతికి డాక్టరేట్



ప్రజాశక్తి-గుంటూరు : నల్లపాడులోని ఎంబిటిఎస్ పాలిటెక్నిక్ కాలేజిలో ఇంగ్లీష్ అధ్యాపకురాలు డి.స్వాతికి శ్రీ పద్మా వతి మహిళా యూని వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆమె 'ట్రాన్స్‌లేటింగ్ ది 1960 తెలుగు నావెల్ రేపటి వెలుగు ఇన్‌టూ ఇంగ్లీష్ ఎ స్టడీ ఆఫ్ ది ఛాలెంజెస్' అనే అంశంపై పరిశోధన చేశారు. స్వాతికి వర్సిటీలోని ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ పెద్ది హరిపద్మరాణి గైడ్‌గా వ్యవహరించారు. డాక్టరేట్ పొందిన సందర్భంగా స్వాతిని కళాశాల ప్రిన్సిపాల్ టి.శేఖర్, జనరల్ సెక్షన్ హెచ్‌ఓడి ప్రతాప్‌రెడ్డి, తోటి అధ్యాపకులు అభినందించారు.

మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు సిఐడి నోటీసులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్యకు సిఐడి అధికారులు సోమవారం నోటీసులు జారీ చేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా రేషన్ మాఫియా చేతిలో బర్నబాసు అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. అప్పట్లో ఈ ఘటనను పోలీసులు సీరియస్‌గా తీసుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ ఈ ఘటనపై సిఐడి విచారణ కోరుతూ ప్రభుత్వానికి లేఖ రాశారు. ప్రభుత్వం ఇటీవల బర్నబాసు హత్య కేసు విచారణను సిఐడికి అప్పగించింది. సిఐడి విచారణ ఇటీవల ప్రారంభం అయింది. ఇందులో భాగంగా అప్పటి ఎమ్మెల్యే కిలారి రోశయ్యను కూడా విచారణ చేయాలని కూటమి నాయకుల ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు మంగళవారం విచారణకు రావాలని సిఐడి నోటీసులు ఇచ్చింది.

విశాఖ-గుంటూరు మధ్య ఫ్రెష్‌బస్ స్లీపర్ సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు : విశాఖపట్నం-విజయవాడ-గుంటూరు మధ్య ఎలక్ట్రిక్ స్లీపర్ వాహనాలు ప్రవేశపెట్టినట్లు ఫ్రెష్‌బస్ వ్యవస్థాపకులు, సిఇఒ సుధాకర్ చిర్రా ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే సీటింగ్ సదుపాయంతో గత నెల రోజులుగా సర్వీసులు నడుస్తున్నాయని, తాజాగా స్లీపర్ సర్వీసులు నడుపుతున్నామన్నారు. సుదీర్ఘ ప్రయాణం మరింత సౌకర్యంగా ఉండేందుకు మిడ్ పాయింట్ అయిన రాజమండ్రి వద్ద రుచికరమైన తాజా ఆహారం, శుభ్రమైన వాష్‌రూమ్ సదుపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. అన్ని ఫ్రెష్‌బస్ ఎలక్ట్రిక్ బస్సులూ నిశ్శబ్దంగా పనిచేసే ఏసీ క్యాబిన్‌తో ఉంటాయని, పరిశుభ్రమైన, విశాలమైన స్లీపర్ బెర్తులు, ప్రయాణంలో ఉచిత స్నాక్స్, పానీయాలు అందిస్తామన్నారు. ప్రతి వంద కిలోమీటర్ల ప్రయాణానికి 10 గ్రీన్ కాయిన్స్ ఇస్తున్నామని, ప్రయాణికులు వీటిని తమ తదుపరి ప్రయాణ టిక్కెట్ల కొనుగోలు సమయంలో ఉపయోగించవచ్చున్నారు. freshbus.com వెబ్‌సైట్‌లోగానీ, యాప్‌లోగానీ టిక్కెట్లు బుక్ చేసుకోవచ్చన్నారు. తరచుగా ప్రయాణించే వారు 10 రైడ్‌లలో ఒక్కో రైడ్‌కు రూ.50 ఆదా చేసుకోవడానికి ఫ్రెష్ కార్డును కొనుగోలు చేయవచ్చున్నారు. ప్రయాణికులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు.

ఘనంగా లావు రత్తయ్య పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు

విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య జన్మదిన, ఫౌండేషన్ డే వేడుకలు సోమ వారం విజ్ఞాన్ యూనివర్సిటీలో సోమవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రక్తదాన శిబిరం నిర్వహించారు. వేడుకల్లో లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థు లతో తనకున్న అనుబంధం మాటల్లో వర్ణించలేనిదని, అందుకోసమే ప్రతి సంవత్సరం తన పుట్టిన రోజును ఇలా విద్యార్థుల మధ్య జరుపుకోవడానికి ఇష్టపడతానని పేర్కొన్నారు. విద్యార్థులందరూ జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తే తాను ఇంకా ఎక్కువ సంతోషిస్తామని తెలియజేశారు. జీవితంలో ఎవరైనా ఉన్నత స్థాయికి చేరాలంటే వారు ఎదుర్కొనే కష్టాలు, చేసే త్యాగాలను బట్టే వాళ్లకు ఫలితం లభిస్తుందన్నారు. అనంతరం పుట్టిన రోజు కేక్ కట్ చేసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో సత్తాచాటిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో అనంత్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సీఎండీ డాక్టర్ పావులూరి సుబ్బారావు, ఎన్‌విదా సీనియర్ ఏఎస్ఐసీ మేనేజర్ మౌనిక, వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, విజ్ఞాన్స్ వైస్‌చైర్‌పర్సన్ ఎల్.రాణి రుద్రమదేవి, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, వర్సిటీ సిబ్బంది పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న లావు రత్తయ్య

ఐవిఆర్ఎస్ సర్వేలో

టాప్ 20లో గుంటూరులో 9 సచివాలయాలకు చోటు

ప్రజాశక్తి-గుంటూరు: రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపాలిటీలు, నగరపాలక సంస్థల్లో ప్రభుత్వం నిర్వహించిన ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం (ఐవిఆర్ఎస్)లో మున్సిపాలిటీలలో పారిశుధ్య సేవల సర్వేలో రాష్ట్రంలో బెస్ట్ 20 సచివాలయాలను ఎంపిక చేయగా వాటిలో 9 గుంటూరు నగరంలోని సచివాలయాలు చోటు దక్కించుకున్నాయని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం మున్సిపాలిటీలు, కార్పోరేషన్లలో చేపట్టిన ప్రజాభిప్రాయ సర్వేలో జిఎంసి పరిధిలోని రెడ్డిపాలెం-02, అమరావతి రోడ్-04, వసంత రాయపురం, రెడ్డిపాలెం-10, చౌడవరం-04, బందావన్ గార్డెన్స్-01, అమరావతి రోడ్-03, శారదా కాలనీ-02, అడవితక్కెల్లపాడు-02 సచివాలయాలు చోటు సాధించాయన్నారు. పారిశుధ్య నిర్వహణపై అడిగిన ప్రశ్నలకు ప్రజలు ఇచ్చిన సమాధానాల ఆధారంగా సచివాలయాల ఎంపిక జరిగిందన్నారు.

మలినేనిలో బూట్‌క్యాంప్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో ఎఐ, ఐఓటిపై ఇసిఇ మూడవ సంవత్సరం విద్యార్థులకు ఆరురోజుల బూట్ క్యాంప్ సోమవారం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ జెట్టి అప్పారావు, డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు, విభాగాధిపతి డాక్టర్ డి.విజయసారధి, మేక్ స్కిల్డ్ సిఇఒ మధు పర్వతనేని పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ బూట్‌క్యాంప్ విద్యార్థుల భవిష్యత్‌కు దోహదపడే విధంగా ఉంటుందని, సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారుతున్న ఈ యుగంలో, విద్యార్థులు స్వయంగా ఆలోచించే శక్తిని పెంచుకోవాలని, కృత్రిమ మేధ, ఐఓటీ వంటి రంగాల్లో ప్రావిణ్యం సాధిస్తే పరిశ్రమలో విస్తృత అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న డైరెక్టర్, ప్రిన్సిపాల్ తదితరులు

విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే షోకాజ్ నోటీసులు

కలెక్టర్ గ్రీవెన్స్‌కు 287 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇస్తున్న అర్జీలు రీఓపెన్ కాకుండా, ప్రజలు సంతృప్తి చెందేలా నిర్దేశిత గడువులోగా శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మి, జెసి భార్గవ్‌తేజ, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మికుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఇ.డి. శ్రీనివాస్, డిఆర్ఓ ఖాజావలి, ఆర్.డి.ఓ. శ్రీనివాసరావు ప్రజల నుండి 287 ఫిర్యాదులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ నిర్వహణకు సంబంధించి అర్జీదారుని పిర్యాదును సరిగా ఎండార్స్ చేయడం లేదని, సంబంధిత శాఖలో సరైన అధికారికి పంపడం లేదని పై అధికారులు తనిఖీలు నిర్వహించకుండా క్రింది స్థాయి అధికారుల స్థాయిలోనే పరిష్కరించడం జరుగుతుందని, అర్జీల పరిష్కారానికి విభాగాధిపతులే క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళి సమస్యను పరిష్కరించాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే అధికారులకు షోకాజు నోటీసులు ఇవ్వాలన్నారు.


అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ , ఇతక అధికారులు

ఆర్‌పిలకు 5 నెలల వేతన బకాయిలు ఇవ్వాలి..

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ఆర్‌పిలకు గత 5 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలు విడుదల చేయాలని, బలవంతపు వసూళ్ళ ఆపాలని, పనిభారం తగ్గించాలని కోరుతూ గుంటూరు జిల్లా మెప్మా ఆర్‌పిల యూనియన్ ఆధ్వర్యంలో అర్జీ అందచేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు డి.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అరకొర జీతాలు కూడా సకాలంలో ఇవ్వకపోతే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. మరోవైపు లోన్లు అడిటింగ్ పేరుతో గ్రూపుల నుండి రూ.1500లు వసూలు చేయాలని పై అధికారుల నుండి ఒత్తిడి వల్ల ఆర్‌పిలు తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. పుస్తకాల అమ్మకాలకు కూడా 500 వసూలు చేస్తున్నారన్నారు. బలవంతపు వసూళ్ల ఆపాలని కోరారు. ఇటీవల కాలంలో ఆర్‌పిలపై వస్తున్న కథనాలు వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నా యని, ఆర్‌పిల పట్ల చులకన భావం ఏర్పడుతుందన్నారు. కావున అటు వంటి ఘటనలకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని, ఆర్‌పిలకు మనోధైర్యం కల్పించాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.రమణ, ఎస్.రమాదేవి, అంకమ్మ, బషీర, దుర్గ తదితరులున్నారు.



థియేటర్లను తొలగించుకోవటానికి ఆదేశాలు ఇవ్వాలి..



నగరంలోని వెంకటకృష్ణ థియేటర్, కృష్ణమహల్ సినిమా హాళ్లు శిధిలావస్థకు చేరినందున వాటిని గుంటూరు నగరపాలక సంస్థ వారి సమక్షంలో తొలగించటానికి తగిన చర్యలు తీసుకోవాలని సదరు భవన కో-ఓనర్ కడియాల వెంకటకృష్ణ గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. ఈ థియేటర్ నిర్మించి 50 ఏళ్లు అవుతుందని, ప్రస్తుత సదరు థియేటర్ శిధిలావస్థలో ఉన్నందున 2024 జులై 22న సినిమాటోగ్రఫీ యాక్ట్ కింద జాయింట్ కలెక్టర్, లైసెన్సింగ్ అధారికిటీ లెటర్ పెట్టుకున్నామని చెప్పారు. ఆ తర్వాత ఫైర్, రెవెన్యూ, ఆర్అండ్‌బి వారు సినిమా హాల్‌ను పరిశీలించి, ఈ రెండు థియేటర్లు ఆన్‌ఫిట్ అని, ప్రజలకు హానికరం అని రిపోర్ట్ ఇచ్చారన్నారు.థియేటర్లకు చుట్టుపక్కల ఇళ్లు, వ్యాపార సముదాయాలు ఉన్నాయని, కావున జిఎంసి వారి పర్యవేక్షణలో వాటిని తొలగించటానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కావున ప్రజాశ్రేయస్సు దృష్ట్యా తగు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

వికలాంగుల కాలనీలో

తాగునీటి ట్యాంక్‌కు ఉచిత విద్యుత్ ఇవ్వాలి




తెనాలి మండలం, కోపల్లెలోని వికలాంగుల కాలనీలో మౌలిక సదుపా యాలు కల్పించాలని కోరుతూ కాలనీ వాసులు అర్జీ అంద చేశారు. 2016లో కోపల్లెలో ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు ఇచ్చిందని, ప్రభుత్వం, విఆర్ఓ సహకారంతో 60 మంది ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్నామని, కానీ తాగునీరు, రోడ్లు, డ్రైనేజి సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నామని తెలిపారు. దివ్యాంగులైన తాము కొట్టుడు పంపు ద్వారా నీళ్లు తెచ్చుకుంటున్నామని చెప్పారు. 5వేల లీటర్ల సామర్థ్యంతో రెండు ట్యాంకర్లు ఉన్నాయని, 75 గృహాలకు పైప్‌లైన్ కనెక్షన్ ఇచ్చి 2 హెచ్‌పి సామర్థ్యంతో రెండు సబ్‌మెర్సిబుల్ మోటార్లు అమర్చారన్నారు. కానీ మోటార్లు నడపటానికి విద్యుత్ సౌకర్యం లేదన్నారు. కావున ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించాలని కరారు.

రజక కమ్యూనిటీ హాల్‌కు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో సుమారు 25 వేలమంది రజక ప్రజలు నివసిస్తున్నారని, వారి కుటుంబ వివాహాది ఫంక్షన్లకు, సామాజిక సంక్షేమ సమావేశాల నిర్వహణ కోసం రజక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం కేటాయిస్తూ గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్‌లో తీర్మానం ఆమోదించాలని ఆంధ్రప్రదేశ్ రజక వత్తిదారుల సంఘం నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో సంఘం నాయకులు నగర కమిషనర్ పులి శ్రీనివాస్‌కు, మేయర్‌కు కోవెలమూడి రవీంద్రకు అర్జీ అందచేశారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ కౌన్సిల్‌లో ఈ అంశాన్ని పెట్టాలని సిటీ ప్లానర్‌ను ఆదేశించారన్నారని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బొజ్జ సుబ్బారావు తెలిపారు. అలాగే మేయర్ స్పందిస్తూ కమ్యూటి హాల్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అర్జీ ఇచ్చిన వారిలో నాయకులు వి. అంజయ్య, జిల్లా అధ్యక్షులు మండూరు వెంకట నరసయ్య, నగర కోశాధికారి వెంపాటి చిన్న కొండయ్య (సీతయ్య), అధ్యక్ష, కార్యదర్శులు బి. సుబ్రహ్మణ్యం, పి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


కమిషనర్‌కు అర్జీ ఇస్తున్న రజక వృత్తిదారుల సంఘం నాయకులు

ఆర్‌విఆర్‌జెసిలో ప్రపంచ ప్రకృతి దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు :పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి జీవి మనుగడ ప్రకృతి పరిరక్షణపైనే ఆధారపడి ఉందని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని అన్నారు. సోమవారం ప్రపంచ ప్రకృతి దినోత్సవం సందర్భంగా కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి భారీ సంఖ్యలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు, అధ్యాపకులు

ప్రత్తిపాడు తహశీల్దార్‌గా సుజాత

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



బాధ్యతలు స్వీకరిస్తున్న సుజాత

ప్రత్తిపాడు తహశీల్దార్‌గా జి.సుజాత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె తుళ్ళూరు మండలం నుంచి ప్రత్తిపాడు వచ్చారు. ప్రత్తిపాడులో పని చేస్తున్న తహశీల్దార్ జి.కరుణకుమార్ గుంటూరులోని ఆర్‌డిఓ కార్యాలయం ఏఓగా బదిలీ అయ్యారు.

నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ప్రత్తిపాడు



పైపులను బాగు చేస్తున్న ప్లంబర్, సిబ్బంది

ప్రత్తిపాడు నియోజకవర్గంలోని కొయావారి పాలెంలో నీటి సమస్యపై ప్రత్తిపాడు శాసన సభ్యులు డాక్టర్ బూర్ల రామాంజ నేయులు సోమవారం డిపిఒ దృష్టికి తీసు కెళ్లారు. స్పందించిన డిపిఒ అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించారు. సమస్య తీరడంతో ఎమ్మెల్యేకి గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మద్యం మత్తులో వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన సత్తెనపల్లి మండలం భగుబండ గ్రామంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. చందు వెంకటేశ్వరరావు (41) ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య దుర్గాభవాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాగులు మీరా జెండా పండుగ

ప్రజాశక్తి- తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సీతానగరం ప్రకాశం బ్యారేజీ వద్ద నాగులు మీరా జెండా పండుగ సోమవారం సాయంత్రం ఫిషర్ మాన్ అధ్యక్షులు సైకం మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రతి యేడాది నాగులు మీరా జెండా ఎత్తటం పరిపాటిగా మారిందన్నారు. మత్స్య కారులు సుఖసంతోషాలతో ఉండాలని కార్య క్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సి.సురేష్, కె.శంకర్, ఎన్.లక్ష్మయ్య, పి. వాసు, ఎన్.చంటి పాల్గొన్నారు.

టీచర్లను బోధనకే పరిమితం చేయాలి

ప్రజాశక్తి - రెంటచింతల

కర్మయోగి యాప్, పి-4 బాధ్యతల నుంచి టీచర్లకు మినహాయింపు ఇచ్చి బోధనకే పరిమితం చేయాలని యుటిఎఫ్, ఎస్‌టియు నేతలు వేర్వేరు ప్రకటనలో పేర్కొన్నారు. పి-4లో భాగంగా ఉపాధ్యాయులు వారు పని చేసే గ్రామాల్లో అట్టడు గున ఉన్న కుటుంబాలను దత్తత తీసుకోమని చెప్పటం బోధనేతర పనులు కిందకే వస్తుం దన్నా రు. కర్మయోగి యాప్ ఉపాధ్యాయులపై బలవం తంగా రుద్దుతున్నారని ఇందులో ఆన్‌లైన్ కోర్సుల్లో ప్రతి ఉపాధ్యాయుడు 56 వీడియోలు పూర్తి చేయా లని పేర్కొనడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని యుటిఎఫ్ నాయకులు నాసరయ్య జాన్ విజయ రాజ్‌కుమార్ డాక్టర్ చిన్నమ్మ, ఎస్‌టియుకు చెందిన జిల్లా కౌన్సిల్ మెంబర్స్ శ్రీనివాసరావు, చంద్రశేఖర్ పేర్కొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - నాదెండ్ల

నరసరావుపేట యం.వి.రెడ్డి కంటి హాస్పటల్ వారు నాదెండ్ల మండలం అమీన్ సాహెబ్ పాలెం గ్రామంలోని యన్.టి.రామారావు విగ్రహం దగ్గర ఉన్న పాల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం నిర్వహించారు. 55 మంది శుక్లాలు ఉన్న వారు, 22మంది మిగతా వాళ్ళకి కళ్లజోళ్లు 30 శాతం తగ్గింపు ధరతో ఇచ్చారన్నారు. శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు, పూనాటి కోటేశ్వరరావు, గుర్రం రామారావు, డాక్టర్ ఎంవి రెడ్డి కంటి వైద్యశాల పిఆర్‌ఓ దిలీప్ పాల్గొన్నారు.

గంబుషియా చేపలు విడుదల

ప్రజాశక్తి - కొల్లిపర



కొల్లిపరలో గంబుసియా చేపలను విడుదల చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

మండలంలోని మున్నంగి గ్రామంలోని మురుగు కాల్వల లోని నిల్వనీటిలో దోమల పెరుగుదలను నివారించేందుకు గంబూసియా చేపలను మంగళవారం విడుదల చేసినట్లు తెనాలి సబ్ యూనిట్ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి అన్నారు. వంగల పున్నారెడ్డి మాట్లాడుతూ ఎటువంటి రసాయనిక పదార్థాలు వినియోగించు కోకుండా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో గంబూసియా చేపలను వేయడం వల్ల ద్వారా దోమల ఉత్పత్తి తగ్గిపోతుందని తెలిపారు. ఒక్క గంబూసియా చేప రోజుకి 180 నుంచి 300 దోమల లార్వాలను ఆహారంగా తీసుకుంటుందన్నారు. ఈ చేపలు సుమారు ఆరునెలల నుంచి మూడేళ్ల వరకు బతికి ఉంటాయని 42 డిగ్రీల ఉష్ణోగ్రతను కూడా తట్టుకుంటాయని అన్నారు. తక్కువ నీటి పరిమాణం ఉన్న నీటి గుంటలలో, ఆక్సిజన్ తక్కువ ఉన్న నీటిలోనూ ఇవి బాగా పెరుగుతాయని చెప్పారు. ప్రజలు ఇంటి లోప, బయట నీటి నిలువ లేకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్నంగి ప్రాథమిక కేంద్రఆరోగ్య విస్తరణాధికారి తుమ్మ నాగ రాజు, స్టాఫ్ నర్స్ కల్పన పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం డెంగ్యూ నియంత్రణా చర్యల్లో భాగంగా గంబూసియా చేప పిల్లలను విడదల చేశారు. మున్సిపల్ కమిషనర్ అలీంబాషా, ఆలయ ఈవో సునీల్ కుమార్, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు, మెడికల్ ఆఫీసర్ అనుష మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహ స్వామి గాలి గోపురం వద్ద చిన కోనేరులో చేపలను వదిలారు. కమిషనర్ మాట్లాడుతూ, నగరంలోని 48 నీటి నిల్వ ప్రదేశాల్లో దాదాపు 2.2 లక్షల చేప పిల్లలను వదిలామని, ఇది దోమల వృద్ధిని నిరోధించి సీజనల్ వ్యాధుల నివారణకు దోహదపడు తుందని తెలిపారు. ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని, మంచినీటిని కాచి వడపోసి తాగాలని సూచించారు. కార్యక్రమంలో మలేరియా యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ, ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

గాంబుసియా చేపల ద్వారా లార్వా నివారణ చేయవచ్చని ప్రత్తిపాడు కోలోకేటెడ్ పిహెచ్‌సి డాక్టర్ దుర్గాప్రసాద్ అన్నారు. సోమవారం ప్రత్తిపాడులో నీటి నిల్వలు, చెరువులో గంబూసియా చేపలు వేశారు. డాక్టరు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ గంబూసియ చేపలు దోమ లార్వాను ఆహారంగా తీసుకోవడం ద్వారా దోమలు వృద్ధి చెందవన్నారు. తెలిపారు. ఏఎన్‌ఎంలు, ఎంఎల్ హెచ్‌పిలు, ఆశ లు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - యడ్లపాడు

తిమ్మాపురం బైపాస్ రహదారిలో రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఎస్ ఐ టి శివరామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మేడికొండూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన దోప్పలపూడి హనుమ కృష్ణశాస్త్రి (26) బీటెక్ పూర్తి చేసి కేరళలో ప్రైవేట్ కంపెనీలో జాబ్ చేస్తూ, అద్దంకిలో తన స్నేహితుని వివాహ నిమిత్తం అతని స్నేహితులైన చందు, రాజపుత్ దిలీప్ కుమార్ (బుల్లెట్ యజమాని) లతో కలిసి అద్దంకి తన స్నేహితుని వివాహ నిమిత్తం వెళ్లి తిరిగి వస్తూ తిమ్మాపురం వద్ద వాహనం అదుపుతప్పి డివైడర్ ని ఢీకొట్టారని తెలిపారు. హనుమత్ కృష్ణశాస్త్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ఇరువురు దిలీప్, చందు చికిత్స పొందుతున్నారని వీరి పరిస్థితి కూడా విషమంగా ఉందని తెలిపారు. మృతుడు హనుమత్ శాస్త్రి తండ్రి నాగేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

దేవాలయంలో చోరీ
ఫిర్యాదు చేయని నిర్వాహకులు

ప్రజాశక్తి - పిడుగురాళ్ల





చోరీకి గురైన హుండీలు

సీసీ కెమెరా వైర్లు పీకేసి ఉండి పగలగొట్టి దేవాలయంలో చోరీ జరిగిన ఘటన పట్టణంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్నంలోని మార్కెట్ యార్డు బయట ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాల యంలో ఆదివారం రాత్రి సమయంలో గుర్తు తెలి యని వ్యక్తులు సీసీ కెమెరా వైర్లు పీకేసి దేవాల యంలోని మూడు హుండీలను పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమా చారం ఆధారంగా పోలీసులు దేవాలయం వద్దకు వెళ్లగా నిర్వాహకులు అప్పటికే పగలగొట్టిన హుండీలు తీసేసి వాటి స్థానంలో వేరేవి పెట్టారనీ, ఇంత వరకు చోరీ జరిగినట్లు ఫిర్యాదు వారు ఇవ్వలేదని పోలీసులు తెలియజేశారు.

తాగేందుకు నీరు లేదు..కూర్చోడానికి జాగా లేదు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల



తహశీల్దార్ కార్యాలయంలో కుర్చీలు లేక నిలబడి ఉన్న ప్రజలు

పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో దాహార్తి తీర్చుకోవడానికి మంచి నీరు లేదు.. కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా లేకపోవడంతో అర్జీదారులు ఇబ్బందులు పడ్డారు. సోమవారం నిర్వహించిన గోల్డెన్ గ్రీవెన్స్‌డేలో అర్జీ దారులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధి కారులు విఫలమయ్యారు. గ్రామాల నుంచి వచ్చిన వృద్ధు లు ఇబ్బందులకు గురయ్యారు. కార్యాలయంలో అధికారులు వీడియో కాన్ఫరెన్స్‌లు టెలికాన్ఫరెన్స్‌లు, ఇతర సమావేశాలు నిర్వహించిన సమయంలో అర్జీదారులు గంటల తరబడి నిలబడాల్సి వస్తోంది. ప్రజలకు ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించినప్పటికీ అధికా రులు పట్టించుకోకపోవడం గమనార్హం. గోల్డెన్ డే గ్రీవెన్స్‌కు మూడు అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు.

సత్తెనపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దుతా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి నియోజకవర్గాన్ని రానున్న నాలుగేళ్లలో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దు తానని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వెల్లడించారు. సత్తెనపల్లి మండలం కందులవారిపాలెం గ్రామంలో సోమవారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్ళి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆళ్ళ అమరేశ్వరరావు టిడిపి నాయకులు పసుపులేటి మల్లారెడ్డి దివ్వెల శ్రీనివాసరావు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం ప్రత్తి పాడు నియోజకవర్గంలో జెట్టీ మిట్టబజార్‌లో చేప ట్టారు. మండల కన్వీనర్ గింజుపల్లి శివరామ్ ప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథ కాలతో పాటు నియోజక వర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఉపాధ్య క్షులు కాసు పెంటా రెడ్డి మాజీ జెడ్పిటిసి డక్కుమల్ల భాగ్యరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు గిరిజవోలు వెంక టేశ్వరావు, కోటపాటి సదాశివరావు, కుర్రి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

ఒక్కరోజు సైంటిస్టు సర్టిఫికెట్ సాధించిన విద్యార్థిని

ప్రజాశక్తి-సత్తెనపల్లి



సహస్రను అభినందిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయులు

హైదరాబాద్‌లో ఈనెల 21న జరిగిన ఒక్కరోజు సైంటిస్టు కార్యక్రమానికి స్థానిక హోలీ ఫ్యామిలీ స్కూల్ విద్యార్థిని కోలా గాయత్రి సహస్ర ఎంపికై సర్టిఫికెట్ సాధిం చారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల్లో మెరిట్ విద్యార్థులను ఎంపిక చేసి హైదరాబాదులోని జిగ్నాస సైన్సిస్ట్ ల్యాబ్‌కు తీసుకువెళ్లారు. ఈ ల్యాబ్‌లో సైంటి స్టులు ప్రయోగాలు ఎలా చేయాలో చేసి చూపడంతో పాటు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమాన్ని జిగ్నాస కోఆర్డినేటర్ శ్రీధర్, జిజ్ఞాస హెడ్ డాక్టర్ గీతావాణి ఏర్పాటు చేశారు. కోలా గాయత్రి సహస్రను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ విజయ రాణి, సిస్టర్‌సుజాత, పిఇటి అచ్చిరెడ్డి, స్వర్ణలత పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

జిల్లా స్థాయి యోగా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -మేడికొండూరు

జిల్లాస్థాయి యోగాసన పోటీలు ఈనెల 26న గుంటూరు హౌసింగ్ బోర్డులోని సుమేధ హైస్కూల్లో నిర్వహించారు. ఈ పోటీలలో పేరేచర్ల జిల్లా పరిషత్తు హైస్కూలు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి 13 మంది బహుమతులు సాధించారు. ప్రధానోపాధ్యాయులు రంగరాజు తెలిపారు. హైస్కూల్ విద్యార్థులు టి.అనోష్, పి.విజయసంజయ్, కే.అమూల్య, బి.శాంతి, ఎస్‌కే ఖాదర్, వి.కృష్ణ మనోహర్, ఎస్. కె షాదిల్, వి.నాగవీర, షేక్ బాజీ విద్యార్థులు గోల్డ్, సిల్వర్, బ్రోస్, మెడల్స్ సాధించారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలలో ముగ్గురు విద్యార్థులు, రాష్ట్రస్థాయిలో కృష్ణ జిల్లాలో జరిగిన స్విమ్ అండ్ రన్ రాష్ట్రస్థాయి పోటీలలో మరో ఐదుగురు విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు ఆలపాటి సుజాత, విజయలక్ష్మిని అధ్యాపకులు సన్మానించారు.



కోతకు గురై ప్రమాదకరంగా మారిన రోడ్డు

ఈరోడ్డులో ప్రయాణం ప్రమాదం

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని మంగళగిరిపాడు తురకపాలెం గ్రామంలో ప్రధాన రహదారి కోతకు గురైంది. ఇటీవల ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు వాగు ఉధృతికి పెద్ద గొయ్యి ఏర్పడింది. ఆ మార్గం గుండా నిత్యం వాహనాలు రాకపోకలు కొనసాగిస్తుంటాయి. రోడ్డు సగానికి పైగా కోతకు గురి కావడంతో పిల్లలు ఆ ప్రాంతం వైపు వెళ్తే గుంటలో పడే ప్రమాదం ఉంది ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారుల స్పందించి రోడ్డుకు వెంటనే మరమ్మత్తులు చేసి గుంటను పూడ్చాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

ఘర్షణలో నలుగురు అరెస్టు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం రెంటపాళ్ళ గ్రామంలో ఇటీవల జరిగిన ఘర్షణ కేసులో నలుగురిని రూరల్ పోలీసులు సోమ వారం అరెస్టు చేశారు. వల్లెపు రాంబాబు, వీరయ్య, అనిల్ కుమార్, రవితేజను అరెస్టు చేసినట్లు రూరల్ ఎస్ఐ అమినుద్దీన్ తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు చెప్పారు.